# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
# వార్త
బుధవారం 21, ఆగష్టు 2024 16 పేజీలు





## వైద్యులు దేవుడితో సమానం
-మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి






2వ పేజీలో...

# ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల స్క్రూట్నీని సకాలంలో.. పూర్తి చేయాలి

- మూడు నెలల్లో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్షేత్ర పరిశీలన పూర్తి చేయాలి
- రాబోయే ఐదు రోజుల పాటు భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- పెండింగ్ ధరణి దరఖాస్తుల స్క్రూట్నీ పూర్తి చేయాలి
- నూతన ఆర్ఓఆర్ చట్టం ముసాయిదా బిల్లుపై వర్క్‌షాప్ నిర్వహణ
- ఎల్ఆర్ఎస్, భారీ వర్షాలు, ధరణి, ఆర్ఓఆర్ చట్టంపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**ఖమ్మం బ్యూరో, ఆగస్టు 20, ప్రభాతవార్త:** ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల స్క్రూట్నీని కట్టుదిట్టంగా సకాలంలో పూర్తి చేయాలని జిల్లాలో అవసరమైతే అదనపు సిబ్బందిని తాత్కాలికంగా నియమించాలని రాష్ట్ర, రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం మంత్రి ఖమ్మం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్‌హాల్ నుంచి, హైదరాబాద్ సచివాలయం నుంచి రాష్ట్ర సిఎస్ శాంతికుమారి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి ఎల్ఆర్ఎస్, భారీ వర్షాలు, ధరణి, ఆర్ఓఆర్ చట్టంపై జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.

మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ సంబంధించి దాదాపు 20లక్షలకు పైగా దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, వీటి స్క్రూట్నీనీ నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేకశ్రద్ధ చూపించి సకాలంలో పూర్తి చేయాలని, అవసరమైతే జిల్లాలో అదనపు సిబ్బందిని తాత్కాలిక ప్రాతిపదికన నియమించాలని మంత్రి సూచించారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులలో అవసరమైన సమాచారాన్ని క్షేత్ర స్థాయిలో పర్యటించి వివరాలను సేకరించాలని, జిల్లాలో ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ప్రకారం అవసరమైన బృందాలను ఏర్పాటు చేసి వారు వివరాలు సేకరించి యాప్‌లో నమోదు చేసేలా చూడాలని మంత్రి తెలిపారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను సర్వేనెంబర్ వారీగా సంబంధిత రెవిన్యూ గ్రామం, మున్సిపాలిటీలలో బృందాలు క్షేత్రస్థాయి పరిశీలన చేసి జిపిఎస్ ద్వారా సదరు

# రహదారులు.. రక్తసిక్తం

- రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి
- మరొకరి పరిస్థితి విషమం
- ఖమ్మం రూరల్ మండలంలో కవలలు, ములకలపల్లిలో ట్రాక్టర్ బోల్తాపడి నవదంపతులు మృతి

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రహదారులు రక్తమోడాయి. ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లి వద్ద బైక్‌ను వెనుక నుంచి టాటా ఏస్ వాహనం ఢీకొనడంతో దానవాయిగూడెం గ్రామానికి చెందిన ఇద్దరు కవలలు అక్కడికక్కడే మృతిచెందారు. మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. అలాగే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం వికె రామవరం గ్రామానికి చెందిన నవదంపతులు ట్రాక్టర్ బోల్తాపడడంతో అక్కడికక్కడే మృతిచెందారు.

9వ పేజీలో...



# పనిప్రదేశాల్లో రక్షణ తప్పనిసరి

- బొగ్గు ఉత్పత్తికి నిర్దిష్టమైన ప్రణాళిక తయారుచేసుకోవాలి
- యాంత్రికశక్తిని సంపూర్ణంగా వినియోగించుకోవాలి
- మణుగూరు ఏరియాలో పర్యటించిన డైరెక్టర్(పిపి) జి.వెంకటేశ్వరరెడ్డి



16 లో..

# దమ్మపేటలో 508 కేజీల గంజాయి పట్టివేత

రూ ; 1.78 కోట్ల విలువ ఉంటుందని అంచనా

- అదుపులో ఆరుగురు
- మిగిలిన వారి కోసం గాలింపు
- వివరాలు వెల్లడించిన ఎస్పి రోహిత్ రాజ్



# ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల స్క్రూట్నిని సకాలంలో పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)

భూమి కో ఆర్డినేట్స్ పక్కాగా నమోదు చేస్తారని, అదే సమయంలో ఈ భూములు నీటి వనరుల బఫర్ జోన్, నాలా, చెరువులు, హెరిటేజ్ బిల్డింగ్, డిఫెన్స్ లాండ్ పరిధిలోని కావని ధ్రువీకరించాలని అన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ఫీల్డ్ వెరిఫికేషన్ 3నెలల్లో పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ఎల్ఆర్ఎస్ ప్రక్రియ ద్వారా ఎక్కడ ప్రభుత్వభూమికి నష్టం కలగవద్దని, అదే విధంగా నీటి వనరులు, కాలువలు, చెరువుల ఆక్రమణలకు పాల్పడవద్దని అధికారులకు సూచించారు. రాబోయే ఐదురోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని నీటి వనరుల నిర్వహణ సమర్థవంతంగా ఉండాలన్నారు. ధరణి పోర్టల్‌లో పెండింగ్ ఉన్న దరఖాస్తుల స్క్రూటినీ పూర్తి చేసి పరిష్కరించాలని తిరస్కరించే దరఖాస్తులకు సదరు కారణాలు తెలియజేయాలన్నారు. భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నూతన ఆర్ఓఆర్ చట్టం ముసాయిదా బిల్లు ప్రతిపాదించిందని, దీనిపై జిల్లాలో ఆగస్టు 23, 24 తేదీల్లో వర్క్‌షాప్‌లు నిర్వహించి ముసాయిదా బిల్లులో చేయాల్సిన మార్పులు, మెరుగైన సూచనలు ఏవైనా ఉంటే ఫీడ్ బ్యాక్ రెవిన్యూశాఖ ముఖ్య కార్యదర్శికి అందజేయాలని మంత్రి సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీపీయం పార్టీ కోసం కుటుంబాన్ని త్యాగం చేసిన త్యాగశీలి అనసూర్యమ్మ

**మునగాల, ప్రభాతవార్త :**

నమ్మిన సిద్ధాంతం కోసం కడవరకు కమ్యూనిస్టుగా బతికి సీపీయం పార్టీ నిర్మాణం కోసం కుటుంబాన్ని త్యాగం చేసిన త్యాగశీలి కామ్రేడ్ ముదిరెడ్డి అనసూయమ్మ అని సీపీయం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి అన్నారు. మంగళవారం అనారోగ్యంతో అనసూర్యమ్మ మృతి చెందడంతో మునగాల మండలం నరసింహులగూడెం గ్రామంలో వారి భౌతికకాయంపై పూలమాల వేసి జోహార్లు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ .. మునగాల పరిగణలో కమ్యూనిస్టు పార్టీకు కంచుకోటగా ఉన్న నరసింహులగూడెం గ్రామంలో సీపీయం పార్టీ నిర్మాణం కోసం బలైన మొక్కవోని ధైర్యంతో పార్టీ శ్రేణులకు అండగా ఉండి కుటుంబాన్ని కాపాడడంలో అనసూర్యమ్మ కీలకపాత్ర పోషించారని అన్నారు. ఆమె ధైర్య సాహసాలు ప్రతి కార్యకర్తకు ఆదర్శంగా నిలిచాయని అన్నారు. సీపీయం పార్టీకు అనసూర్యమ్మ మృతి తీరని లోటన్నారు. ఆమె ఆశయ సాధన కోసం పునరాంకితం కావాలని పిలుపునిచ్చారు. అంత్యక్రియల్లో సీపీయం నల్గొండ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, సీపీయం సూర్యాపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, నెమ్మాదివెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, కోటగోపి, సీపీయం జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి, మిట్టగడుపుల ముత్యాలు, పల్లె వెంకట్‌రెడ్డి, చిన్నపంది నరసయ్య, వీరబోయిన రవి, సీపీయం నల్గొండ జిల్లా కమిటీ సభ్యులు



పుచ్చకాయల నర్సిరెడ్డి, సీపీయం పార్టీ కార్యదర్శి చందా చంద్రయ్య, అనంతగిరి మండల కార్యదర్శి రాపోలు సూర్యనారాయణ, సీపీయం హుజూర్‌నగర్ మండల కార్యదర్శి పోషణపోయిన హుస్సేన్, జిల్లా నాయకులు శీలం శ్రీను, సీపీయం పార్టీ నాయకులు షేక్ సైదా, వీరబోయి వెంకన్న, పిచ్చయ్య, గ్రామ మాజీ సర్పంచ్ జూలకంటి కొండారెడ్డి, మాజీ ఎంపీటీసీ జూలకంటి విజయలక్ష్మి, సీపీయం శాఖ కార్యదర్శి మారం వెంకటరెడ్డి, ఉయ్యాల నర్సయ్య, నాయకులు సోమవంగు గురవయ్య, శరబంధ తదితరులు పాల్గొన్నారు.

# వైద్యురాలిపై అత్యాచారాన్ని నిరసిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ



**కోదాడ, ప్రభాతవార్త :**

కోల్‌కత్తాలో వైద్యురాలు మేమితపై జరిగిన అత్యాచారాన్ని నిరసిస్తూ మంగళవారం మహిళా మండలి అధ్యక్షురాలు నూనె సులోచన ఆధ్వర్యంలో స్థానిక రామాలయం నుంచి బస్టాండ్ వద్ద గల గాంధీ విగ్రహం వరకు పట్టణ మహిళలు కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా నూనె సులోచన మాట్లాడుతూ .. వైద్యులు, దేవుళ్ళతో సమానమని వైద్యో నారాయణ హరి అన్న పదాన్ని మరిచి ఒక వైద్యురాలిపై సభ్యసమాజం తలదించుకునేలా దాడి చేసి అత్యాచారం చేయడం విషాదకరమని ఆవేదన వ్యక్తం చేశారు.

మమతా బెనర్జీ ఒక మహిళ అయ్యి ఉండి ఒక మహిళా డాక్టర్‌ను చంపిన హంతకులకు మద్దతుగా నిలవడం శోచనీయమని అన్నారు. ఆమెను వెంటనే సస్పెండ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంఘటన జరిగి వారం రోజులు అయినా ఇప్పటి వరకు దోషులను గుర్తించి అరెస్టు చేయడం గాని, శిక్షించడం గాని జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి మానవ మృగాలను నరరూప రాక్షసులను కఠినంగా శిక్షించాలని, ఇలాంటి సంఘటనలు జరగడం వలన భవిష్యత్తులో డాక్టర్ చదవడానికి మహిళలు ఎవ్వరూ ముందుకు రారని అన్నారు.

ఇలాంటి సంఘటనలు పునరావృత్తం అవ్వకుండా కేంద్ర ప్రభుత్వాలు కొత్త చట్టాలు ఏర్పరచి దోషులను ఉరి తీయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మేదర లలిత, మాజీ కౌన్సిలర్ పాలూరి ఈశ్వరి, రామ్‌శెట్టి కృష్ణవేణి, మాతంగి శైలజ, ఎం.దేవి, గురులక్ష్మి, ప్రమీల, లక్ష్మి, శెట్టి శిరీష, రామ్‌శెట్టి ప్రమీల, కోట గురులక్ష్మి, సుంకర సూర్యకళ, ఖాజాబీ, కళావతి, సంధ్య, అన్నపూర్ణ, సత్యవతి, తదితరులు పాల్గొన్నారు.

# దళితుల సాగుభూమి సమస్యపై తహసిల్దార్‌కు వినతి

**మునగాల, ప్రభాతవార్త :**

దళితులు సాగు చేసుకుంటున్నవంటి భూమిపై పెత్తందారులు ఆగడాలు సాగిస్తూ అధికార పార్టీ నాయకుల వత్తాసుతో దళితులపైనే కేసులు పెడుతూ ఇబ్బందులకు గురి చేయడం సరైంది కాదని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కోదాడ నియోజకవర్గ ఇంచార్జ్ బాణాల అబ్రహం అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం నందు గణపవరం గ్రామ దళితుల భూమి సాగు సమస్యపై స్థానిక తహసిల్దార్ ఆంజనేయులుకు వినతి పత్రాన్ని అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ... మండల పరిధిలోని గణపవరం గ్రామంలో సర్వే నెంబర్ 28లో చెరువు శంకం కింద ఉన్న భూమిలో ఆ గ్రామానికి చెందిన సెంటు భూమిలేని నిరుపేద దళిత కుటుంబాలైన సూరేపల్లి గోపిర, సూరేపల్లి రమేష్, సూరేపల్లి శ్రీను, సూరేపల్లి నాగార్జున కుటుంబాలకు చెందిన వారు తన తాతలు, తండ్రుల నుంచి తమకు తిండి గింజల కోసం, కుటుంబ పోషణ కోసం వ్యవసాయం సేద్యం చేసుకునేవారని, అలాంటి భూమిపై ఆధారపడి పండిన పంటలో కాలం వెళ్ళదీస్తున్న దళిత కుటుంబాలపై కక్షగట్టి గ్రామానికి చెందిన గోపిరెడ్డి నాగిరెడ్డి అధికార నాయకుల అండతో దళితులపైన దౌర్జన్యానికి దిగుతూ ఆ భూమిని ఆక్రమించుకుని మట్టిని పోసి చదును చేస్తూ తన పక్కనే ఉన్నపొలానికి కలుపుకుని సేద్యానికి దిగడం, దీనికి కొంతమంది అధికారులు, రాజకీయ నాయకులు వత్తాసు పలకడం ఎమ్మార్పీఎస్ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. ఇట్టి భూమి విషయంలో జిల్లా ఎస్పీ, కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత భూ బాధితులు సూరేపల్లి శ్రీను, మాతంగి భిక్షం, బచ్చలకూరి వెంకటేష్, బట్టల బాబు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి

**నడిగూడెం,ఆగష్టు20, ప్రభాతవార్త :**



మండలంలోని కాగితరామచంద్రాపురం గ్రామంలో దివంగత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ముదిరెడ్డి నళిని మాట్లాడుతూ ... సాంకేతిక రంగంలో విప్లవాత్మకమైన సంస్కరణలు తీసుకు వచ్చారని అన్నారు. ఆయన సేవలను కొనియాడారు. స్థానిక సంస్థల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్‌లు కల్పించేందుకు ఎనలేని కృషి చేశారని అన్నారు. ఓటు హక్కు వయస్సు 18 యేండ్లకు తగ్గించి యువతకు ఓటు హక్కును కల్పించారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లింగా రెడ్డి, నీలిమ, గాంధీ, సంధ్య, వెంకటరెడ్డి, రవి, సత్తార్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల వేతనాలు పెంచాలి

**నడిగూడెం,ఆగష్టు20, ప్రభాతవార్త :**

కార్మికుల వేతనాలను పెంచకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాలయాపన చేస్తున్నాయని ఏఐటీయూసీ నాయకులు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి యేడు మాసాలు గడుస్తున్నా ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనాలను సవరించకుండా పాత వేతనాలనే కొనసాగిస్తున్నారని అన్నారు. ఎన్నో పోరాటాలు చేసి కార్మికులు సాధించుకున్న 29 కార్మిక చట్టాలను ఎన్‌డీఏ ప్రభుత్వం రద్దు చేసి కార్మికుల హక్కులను కాలరాసే విధంగా చేసిందని అన్నారు. పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు చెల్లిస్తున్నా రూ.3వేల వేతనాన్ని రూ.10వేలకు పెంచాలని కోరారు. రెండవ ఏఎన్ఎంలను వెంటనే రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీలు, ఆశావర్కర్లు, శ్రమదోపిడికి గురవుతున్నందున సమస్యలను పరిష్కరించాలని అన్నారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఏఐటీయూసీ నాయకులు హెచ్చరించారు.

# సాంకేతికతకు ఆద్యుడు రాజీవ్‌గాంధీ

**కోదాడ, ప్రభాతవార్త :**

భారతదేశంలో సాంకేతిక విజ్ఞానానికి ఆద్యుడు రాజీవ్‌గాంధీ అని టీపీసీసీ డెలిగేట్ చింతకుంట లక్ష్మీనారాయణరెడ్డి, మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల రమేష్‌లు అన్నారు. మంగళవారం భారత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతిని పురస్కరించుకుని స్థానిక రంగా థియేటర్‌చౌరస్తాలో రాజీవ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికిన వ్యక్తి రాజీవ్‌గాంధీ అన్నారు. నేటి యువత రాజీవ్‌గాంధీ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ఉన్నత లక్ష్యాలతో జీవిత లక్ష్యాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, యెర్నేని వెంకటరత్నం, బాబు, పెండెం వెంకటేశ్వర్లు, మల్లెల బ్రహ్మయ్య, గుడు గుంట్ల సాయి పంది తిరుపయ్య,పలువురుకౌన్సిలర్‌లు ,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫిర్యాదులకు ప్రత్యేక కౌంటర్‌లు ఏర్పాటు

**నడిగూడెం,ఆగష్టు20, ప్రభాతవార్త :** రైతు రుణమాఫీ 2024కు సంబంధించి మూడు విడతల్లో రైతులకు చెందిన రుణమాఫీ రైతుల ఖాతాల్లో జమ అయినట్లు వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. సాంకేతిక కారణాలు, బ్యాంకు ఖాతాలు సక్రమంగా లేని కుటుంబ నిర్ధారణ జరగని ఖాతాలు, ఆధార్ నెంబర్‌లలో తప్పులు ఉన్నవి, పాస్ బుక్ నెంబర్‌లు లేనివి, బ్యాంకు ఖాతాలో ఉన్న పేర్లతో ఆధార్‌లో ఉన్న పేర్లతో సరిపోని ఖాతాలు కారణాలతో కొందరు రైతులకు చెందిన రుణం ఖాతాలో జమ కాలేదని అన్నారు. ఫిర్యాదులను స్వీకరించేందుకు మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో వ్యవసాయ అధికారి అధ్యక్షతన ప్రత్యేక కౌంటర్‌లు నేటి నుంచి ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రైతుల విజ్ఞప్తులు ఫిర్యాదులను తీసుకోనున్నట్లు పేర్కొన్నారు. రూ.2లక్షల పైబడి రుణం కలిగిన రైతులకు రూ.2లక్షలు పోగా మిగతా రుణం తిరిగి చెల్లించేందుకు రైతులు సంసిద్ధత వ్యక్తం చేసిన నేపథ్యంలో ప్రభుత్వం నుంచి రెండు, మూడు రోజుల్లో పూర్తి స్థాయిలో ఆదేశాలు వెలుబడతాయని అన్నారు. రుణమాఫీకి సంబంధించి విజ్ఞప్తులు, సమస్యలు, సందేహాలు ఉంటే ఆయా క్లష్టర్‌లలో, రైతు వేదికల్లో వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని అన్నారు. గడువు లోపు రుణం పొందిన రైతుకు రుణమాఫీ వర్తిస్తుందని మండల వ్యవసాయాధికారి దేవప్రసాద్ తెలిపారు. జీవో నెంబర్ 567 ప్రకారం రైతులకు రుణమాఫీ అందుతుందని అన్నారు.

# ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు

**నర్సంపేట, ఆగస్టు 20, ప్రభాతవార్త**
స్వర్గీయ మాజీప్రధాన మంత్రి రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా నర్సంపేట స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అద్యక్షులు బత్తిని రాజేందర్, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి తక్కళ్లపల్లి రవీందర్‌రావు రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి, మాజీ వైస్ ఎంపిపి చింతల సాంబరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి కాట ప్రభాకర్, పట్టణ మహిళా కాంగ్రెస్ అద్యక్షురాలు నూనె పద్మ, పట్టణ కిసాన్ కాంగ్రెస్ అద్యక్షులు ముత్తినేని వెంకన్న, మాజీ సర్పంచ్ చిలువేరు రజిని భారతి, జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ పద్మబాయి, పట్టణ కాంగ్రెస్ కార్యదర్శులు నాడెం నాగేశ్వర్లు, మోటం రవికుమార్, పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి బిట్ల మనోహర్, వజినపల్లి శారద, తదితరులు పాల్గొన్నారు.

**చెన్నారావుపేటలో...**
దేశ మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు చెన్నారావుపేటలో మంగళవారం ఘనంగా చెన్నారావుపేటలో మంగళవారం ఘనంగా జరిగాయి రాజీవ్‌గాంధీ 80వ జయంతి సందర్భంగా మండల ఉపాధ్యక్షులు నన్నెబోయిన రమేష్‌యాదవ్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు తాళ్లపెల్లి నర్సయ్యగౌడ్, జిల్లా కార్యదర్శి మొగిళి వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపిపి కేతిడి వీరారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి, మంచాల సదయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్లు సిద్దెన రమేష్, తప్పెట రమేష్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు సంపత్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి ఆవుల రాములు, ఈర్యనాయక్, బొంత శ్రీను, మార్కెట్ డైరెక్టర్ కోరె కుమారస్వామి, కుండె కుమారస్వామి, మాజీ సర్పంచ్ మేకల నర్సయ్య, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు రూపిక శ్రావణ్‌కుమార్, మెంతుల రమేష్ తోట రాము, చెవ్వ వెంకన్న, కందిక ప్రవీణ్‌కుమార్, మైనార్టీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి షేక్ కయాజ్, యువజన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు లక్క రాజు, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల అప్పీళ్ళను పరిష్కరించాలి -టీపీటీఎఫ్


**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :**
గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల బదిలీల అప్పీళ్ళను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని తెలంగాణ ప్రొగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా శాఖ సంబంధిత అదికారులను కోరారు. ఈ సందరబంగా అధ్యక్షుడు బీ.రాజు, జిల్లా కార్యదర్శి బీ.బాబు, ఉపాధ్యాయ దర్శిని పత్రికా సంపాదకులు మునిగడప రామాచారి ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ .. తెలుగు, హిందీ బాషా పండుతలను వారి అంగీకారం లేకుండానే బాలికల పాఠశాలలకు కేటాయించడం జరిగిందని, వారి నుంచి ఆన్‌లైన్ ద్వారా, మ్యాన్యువల్‌గా గాని ఆప్షన్‌ను తీసుకున్న తరువాతనే పాఠశాలలు కేటాయించాలని, బదిలీల సీనియార్టీలో సీనియర్లుగా ఉనన సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు వాళ్ళ యొక్క ఆప్షన్‌ల ప్రకారం పాఠవాలలు కేటాయించబడకుండా జూనియర్లకు కేటాయింబడడం జరిగిందని, జరిగిన నష్టాన్ని



నివారిస్తూ న్యాయమైన ఉత్తర్వులు ఇవ్వాలని, అదేవిధంగా పాఠశాల సహాయకులకు పాఠశాలల కేటాయింపులలో వివిధ రకాలుగా నష్టం జరగడాన్ని సరిచేయాలని సంబందిత అధికారులను డిమాండ్ చేశారు. ఐటిడిఏ కార్యాలయంలో అప్పీళ్ళను స్వీకరించడానికి అధికారులు లేకపోవడంతో అప్పీళ్ళు సమర్పించడానికి వచ్చిన ఉపాధ్యాయులు నిరాశ, నిస్పృహలకు లోనై తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని, వెంటనే ఆయా ఉపాధ్యాయులను పిలిపించి వారి అప్పీళ్ళను పరిశీలించి, చర్చించి న్యాయమైన ఆదేశాలు విడుదల చేయాలని అధికారులను కోరారు. ట్రైబల్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు లక్ష్మణ్, గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం జిల్లా నాయకులు శంకర్ పాల్గొని తమ మద్దతును ఉపాధ్యాయులకు తెలియజేశారు.

# సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే పాయానికి సీపీయం వినతి

**సారపాక, ప్రభాతవార్త :**
పినపాక నియోజకవర్గ శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు మంగళవారం సారపాక ప్రాంతంలో సుందరయ్యానగర్‌కు వచ్చిన సందర్భంగా సీపీయం పార్టీ ఆధ్వర్యంలో సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీయం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ .. గత ప్రభుత్వానికి అనేకసార్లు ప్రజల సమస్యలు చెప్పినా పట్టించుకోలేదని, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక సుందరయ్యానగరం సీపీ రోడ్డు రూ. 25లక్షలు పెట్టి వేయించారని, సీఆర్‌సీ నిధులతో డ్రైనేజీ కట్టించారని, అదేవిధంగా సుందరయ్య నగరంలో ప్రజలు ఎదుర్కొంటున్న మౌళిక సదుపాయాలు, తదితర సమస్యలను ఆ వినతిపత్రంలో పేర్కొని ఎమ్మెల్యే దృష్టికి



తీసుకుని వెళ్ళడం జరిగిందన్నారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే పాయం హామీ ఇచ్చినట్లు తెలియజేశారు. వినతిపత్రం సమర్పించిన వారిలో ఆ పార్టీ నాయకులు పాపినేని సరోజన, ఎస్కే అభిదా, కనకం వెంకటేశ్వర్లు, సభ్యులు కమటం మరియమ్మ, కవులూరి నాగమణి, చంద్రావు, తేజావత్‌కుమార్, దాసు, రమ, రమాదేవి, పద్మ, రాధా, దాసు, అబ్బగార్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ల మానవహారం

**ప్రభాతవార్త, సూర్యాపేట:** కలకత్తాలో జరిగిన జూనియర్ మహిళా డాక్టర్ అభయ దారుణ హత్య, అత్యాచారంపై సుప్రీం కోర్టు జోక్యం చేసుకుని పదిమంది వైద్య నిపుణులతో కమిటీ వేయడం హర్షణీయమని జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ సభ్యులు అన్నారు. జూనియర్ డాక్టర్ అబయకు నివాళులు అర్పిస్తూ జూనియర్ డాక్టర్‌లు మానవహారం ఏర్పాటు చేసి రెండు నిమిషాలు మౌనం పాటించారు.

## నేరాలు-దారుణాలు

### ముదిగొండ సిఐ గా మురళి బాధ్యతల స్వీకరణ



**ముదిగొండ ఆగస్టు 20, ప్రభాతవార్త :**
ముదిగొండ మండల నూతన సిఐ గా వడ్డే మురళి మంగళవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఖమ్మం పోలీస్ కమీషనరేట్‌లో స్పెషల్ బ్రాంచ్ సిఐ గా విధులు నిర్వహిస్తున్న తరుణంలో ఆయన్ను ముదిగొండ పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు. ఇప్పటివరకు మండల స్థాయి పోలీస్ స్టేషన్‌గా ఉన్న దీన్ని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ స్థాయిగా అప్‌గ్రేడ్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల నిర్వహణలో రాజకీయాలకతీతంగా ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. మండలంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పిర్యాధుదారులు నేరుగా తనను సంప్రదించవచ్చునని మధ్య దళారీల మాటలు నమ్మి మోసపోవద్దని అన్నారు. మండల ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ తన వంతు సహకారం అందిస్తానని పేర్కొన్నారు. బాధ్యతలు స్వీకరించిన యస్‌హెచ్‌వో మురళిని యస్ఐ గజ్జెల నరేష్‌కుమార్ స్వాగతించి శుభాకాంక్షలు తెలిపారు.

### మోటార్ సైకిల్ ఫల్టీ: ఒకరికి తీవ్ర గాయాలు

**కామేపల్లి, ఆగస్టు 20 ప్రభాతవార్త:**
మోటార్ సైకిల్ అదుపు తప్పి ఫల్టీకొట్టడంతో ఒకరు తీవ్రంగా గాయపడిన సంఘటన కామేపల్లి మండలం తాళ్లగూడెం తిరుపతమ్మ తల్లిఆలయం వద్ద మంగళవారం చోటు చేసుకుంది. అందుకు సంబంధించిన వివరాలు స్ధానికుల కథనం మేరకు ఇలా ఉన్నాయి. పొన్నెకల్లు గ్రామానికి చెందిన గొడవర్తి సీతారామయ్య మోటార్ సైకిల్ పై ప్రయాణిస్తుండగా అదుపు తప్పి ఫల్టీ కొట్టడంతో గాయపడ్డాడు. గాయపడిన అతనిని చికిత్స నిమిత్తం 108లో వైద్యశాలకు స్ధానికులు తరలించారు.



### ఆశ్రమ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే పాయం

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :**



మండల పరిధిలోని ఉప్పుసాక ఆశ్రమ పాఠశాలను మంగళవారం పినపాక నియోజకవర్గ శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్‌లో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం ఏర్పాటు చేయకపోవడంపై హాస్టల్ వార్డెన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. హాజరు పట్టిక పరిశీలించారు. వసతి గృహాలు, పేద విద్యార్థులుచదువు కోసం వస్తున్నారని, వారికి వసతితో పాటు పౌష్టికాహారం అందించే బాధ్యత తీసుకోవాలని విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది కలిగినా మెనూ ప్రకారం పట్టించుకోకపోయినా చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.




## మమతా బెనర్జీ రాజీనామా చేయాలి

**-సీపీఐ ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దగ్ధం**

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*

కలకత్తా మెడికల్ కాలేజీలో చోటు చేసుకున్న అమానుషణ ఘటనకు బాధ్యత వహిస్తూ పశ్చిమ బెంగాల్ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ రాజీనామా చేయాలని సీపీఐ పట్టణ నాయకుడు సాధనపల్లి సతీష్ అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం పట్టణంలోని ర్యాలీ నిర్వహించి మమతా బెనర్జీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం సతీష్ మాట్లాడుతూ .. సాక్షాత్తు మహిళా ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని కలకత్తా మెడికల్ కళాశాలలో మహిళా జూనియర్ డాక్టర్‌పై సామూహిక హత్యాచారం జరగడం దుర్మార్గమన్నారు. మెడికల్ కళాశాలలో చోటుచేసుకుంటున్న అనేక విషయాలపై ఫోన్ ద్వారా చర్చించిన ఆమెను కక్ష్యపూరితంగా వేధింపులకు గురిచేసి అత్య, హత్యాచారం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అమానుష ఘటనపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి ఫాస్ట్‌ట్రాక్‌కోర్టును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై సంబంధం ఉన్న ప్రతి ఒక్కరిని అదుపులోకి తీసుకుని కఠినంగా శిక్షించాలని, ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా బలమైన చట్టాలను తీసుకురావాలని అన్నారు. దేశంలో నిత్యం ఏదో ఒక మూల మహిళలపై అఘాయిత్యాలు జరుగుతూనే ఉన్నాయని, వీటిని నివారించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో కృష్ణయ్య, మహేష్, శ్రీనివాస్, అన్వేష్, శంకర్, సాగర్, లక్ష్మీ, అరుణ, నాగమణి, వరలక్ష్మి, ముత్యాలు, రాజు, వెంకటరమణ, పాల్గొన్నారు.

## భారత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీకు ఘననివాళి

**-నివాళులు అర్పించిన ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు**

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



భద్రాచలంలోని కూనవరం రోడ్డులో భారతదేశ మాజీ ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ జయంతిని పురస్కరించుకుని స్థానిక శానసభ్యుడు పట్టణంలోని రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ .. దేశానికి రాజీవ్‌గాంధీ సేవలు ఆదర్శంగా నిలిచాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రత్నం రమాకాంత్, బొంబోతుల రాజీవ్, పెద్దినేని శ్రీనివాస్, టీపీసీసీ సభ్యుడు బుడగం శ్రీనివాస్, మండల అధ్యక్షుడు సరెళ్ళ నరేష్, ప్రధాన కార్యదర్శి దొడ్డిపట్ల కోటేష్, బోగాల శ్రీనివాసరెడ్డి, తాళ్ళపల్లి రమేష్‌గౌడ్, భీమవరపు వెంకట్‌రెడ్డి, చాట్ల రవికుమార్, పుల్లగిరి నాగేంద్ర, రామిరెడ్డి, ఒగ్గే రమణ, ఎన్ఎస్‌యూఐ నియోజకవర్గ అధ్యక్షుడు సరెళ్ళ వెంకటేష్, యూత్ నాయకులు గాడి విజయ్, మాచినేని భాను, సబ్కల్లురి భాను, ప్రసాద్, కొప్పుల రాజా, మహిళా నాయకురాలు బొడ మణి, రమాదేవి, అనసూర్య, తదితరులు పాల్గొన్నారు.

## వర్గీకరణకు వ్యతిరేకంగా రేపు జరగో భారత్‌బంద్‌కు తరలిరండి

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*

వర్గీకరణకు వ్యతిరేకంగా రేపు జరగబోయే భారత్‌బంద్‌కు మాలలు వాటి ఉపకులాలు సారపాలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ప్రతి మాల బిడ్డ ఈ యొక్క బంద్‌లో పాల్గొని విజయవంతం చేయాలని, రాబోయే రోజులలో ఈ ఒక్క పోరాటాన్ని ఉధృతం చేయాలని, ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా పాల్గొనాలని ఉమ్మడి ఖమ్మం జిల్లా పోరాటాల గడ్డ అని, మళ్ళీ ఈ జిల్లా నుంచే పోరాడి సాధిస్తామని కొనియాడారు. కార్యక్రమంలో వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి అల్లాడి పాల్‌రాజ్, డేగల వంశీ, తుమ్మల కిరణ్, గుర్రాలు సుదర్శన్, గోనే రేణుక, గుర్రం ప్రసాద్, పాలకుర్తి ప్రభాకర్, కొట్టే అనిల్, తమ్మళ్ళ నాగేంద్ర, చెలికాని శివ, జినుగు దాస్, జయరాజు, లాలయ్య, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**-నియోజకవర్గ అభివృద్ధికి మరిన్ని నిధులు మంజూరుకు కృషి చేస్తా**

**-ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

**-పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే**

*సారపాక, ప్రభాతవార్త :*



మండల పరిధిలోని సారపాకలో సుమారు రూ.50లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను మంగళవారం పినపాక నియోజకవర్గ శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు. సారపాక పరిధిలోని పాత సారపాక, వైఎస్సార్‌కాలనీ, ముత్యాలంపేట, సుందరయ్యనగర్ తదితర ప్రాంతాలలో సీసీ రోడ్లను, పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. శంకుస్థాపన చేసిన పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా స్థానిక నాయకులతో సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్ళాలని పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి మరిన్ని నిధులు మంజూరు చేసేందుకు కృషి చేస్తానని తెలియజేశారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన హామీలను దశల వారీగా అమలు చేస్తున్నదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమమే లక్ష్యంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ అమలు చేసిందన్నారు. సాంకేతిక కారణాల వల్ల కొందరు రైతుల రుణాలు మాఫీకి అంతరం ఏర్పడిందని, త్వరలోనే వ్యవసాయ శాఖ అధికారులు సమస్యలను పరిష్కరించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా గత ప్రభుత్వం పదేళ్ళు అధికారంలో ఉండి పేద ప్రజలకు ఒక్క రేషన్‌కార్డు కూడా జారీ చేయలేదని విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యంలో అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్‌కార్డులు జారీ చేయనున్నట్లు తెలిపారు. త్వరలోనే ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ముఖ్యంగా పూరిళ్ల, రేకుల ఇండ్లలో నివసిస్తున్న పేదలకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపారు. అనంతరం ప్రజలు పలు సమస్యలపై అందజేసిన దరఖాస్తులను స్వీకరించి సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జమలారెడ్డి, తహసిల్దార్ ముజాహిద్, మండల అధికారులు, స్థానిక ఈవో మహేష్, పలువురు కాంగ్రెస్ నేతలు, మహిళా కాంగ్రెస్ నేతలు, యువజన కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

## దుమ్ముగూడెం గోదావరి కరకట్ట మరమ్మత్తులు చేపట్టాలి

**-కరకట్టను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు**

**-పట్టించుకోని ఇరిగేషన్ అధికారులు**

**-దుమ్ముగూడెం గ్రామస్తుల మొర**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం గ్రామం చుట్టూ గోదావరి నదికి ఉన్న కరకట్టపై గోతులు ఏర్పడి ప్రమాదస్థాయిలో ఉందని సంబంధిత అధికారులు కరకట్ట మరమ్మత్తులు చేపట్టాలని దుమ్ముగూడెం గ్రామస్తులు అధికారులకు మొర పెట్టుకున్నారు. ఎన్నో సంవత్సరాల క్రితం నిర్మించిన గోదావరి కరకట్ట వర్షాలు, గోదావరి వరదలకు కరకట్టపై గోతులు ఏర్పడి ప్రమాద స్థాయిలో ఉందని, గోదావరి వరద ఉధృతంగా వస్తే కరకట్ట తెగే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. ఇదిలా ఉండగా దుమ్ముగూడెం గోదావరి కరకట్ట నావిగేషన్ కెనల్‌కు ఉన్న కరకట్టను దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం పరిశీలించారు. గతంలో స్థానిక ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావుకు కరకట్ట విషయమై ఆయన దృష్టికి తీసుకుని వెళ్లగా సంబంధిత ఇరిగేషన్ అధికారులతో చరవాణి ద్వారా మాట్లాడి కరకట్ట మరమ్మత్తులు చేపట్టాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేసినా ఇంత వరకు ఇరిగేషన్ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు కాంగ్రెస్ పార్టీ నాయకుల దృష్టికి తీసుకుని వెళ్ళారు. దీంతో స్పందించిన నాయకులు కరకట్ట విషయాన్ని ఇరిగేషన్ ఉన్నతాధికారులకు, జిల్లా మంత్రుల దృష్టికి తీసుకుని వెళ్ళి స్థానిక ఎమ్మెల్యే ద్వారా చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం గ్రామస్తులతో పాటు కాంగ్రెస్ నాయకులు లంకా శ్రీనివాసరావు, కనుబుద్ధి దేవా, శిరపు అప్పలరెడ్డి, గడ్డం బాలాజీ, కెల్లా శేఖర్, లంకా రాంప్రసాద్, జితేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## బీఎల్‌వోలతో సమావేశం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు దుమ్ముగూడెం తహసిల్దార్ అశోక్‌కుమార్ బీఎల్‌వోలతో మంగళవారం ఒక సమావేశాన్ని నిర్వహించారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన ఈ కార్యక్రమంలో తహసిల్దార్, రెవెన్యూ సిబ్బంది బీఎల్‌వోలకు, సూపర్‌వైజర్‌లకు ఎస్ఎస్ఆర్ 2025 వాటిపై శిక్షణా తరగతులను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్త ఓటర్ నమోదు మరియు మరణించిన వారి జాబితా మార్పులు, చేర్పులు, డబుల్ ఓటర్స్, బీఎస్, ఎల్‌పీ, ఎస్సీలు మొదలగు ఫార్మట్‌లపై బీఎల్‌వోలకు, సూపర్‌వైజర్‌లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గిర్ధావర్ వెంకటేశ్వర్లు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఒంటరి మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

**-ఏపీఎం హేమంతిని**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



ఒంటరి మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అందుకు ఐటీసీ బంధన్ తన వంతు సహకారాన్ని అందిస్తుందని దుమ్ముగూడెం సెర్ప్ ఏపీఎం హేమంతిని అన్నారు. మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామంలో ఐటీసీ బంధాన్ కార్యాలయం వద్ద ఒంటరి మహిళా కుటుంబ లబ్ధిదారులతో మంగళవారం ఒక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఏపీఎం హేమంతిని పాల్గొని మాట్లాడుతూ .. ఐటీసీ బంధన్ ద్వారా లబ్ధిపొందిన ప్రతి మహిళను ఆయా గ్రూపుల వారీగా పొదుపు సంఘాల్లో చేర్పించుకోవడం జరుగుతుందని, వ్యాపారం చేసే మహిళలకు పొదుపు సంఘాల్లో ఉన్న అవకాశాలు గురించి పూర్తిగా ఆమె వివరించారు. ఐటీసీ బంధాన్ సంస్థ జిల్లా కో.ఆర్డినేటర్ ఉత్తమ్ మార్జిత్, బ్రాంచ్ మేనేజర్ జే.సాయికుమార్, పలువురు సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ 80వ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. లక్ష్మీ నగరం గ్రామంలోని ఆ పార్టీ కార్యాలయంలో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టీపీసీసీ సభ్యుడు నల్లపు దుర్గాప్రసాద్ మాట్లాడుతూ .. నిరుపేదలకు అండగా నిలిచిన ఆపద్బాంధవుడు సాంకేతిక పరిజ్ఞానానికి నాంది పలికిన నాయకుడు రాజీవ్‌గాంధీ అని కొనియాడారు. అణగారిన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన గొప్ప నాయకుడు అని, యువతకు రాజీవ్‌గాంధీ ఎంతో స్ఫూర్తిదాయకమని ఆయన కొనియాడారు. ఆ పార్టీ నాయకులు లంకా శ్రీనివాసరావు, పిలకా వెంకటరమణారెడ్డి, శిరపు అప్పలరెడ్డి, కనుబుద్ధి దేవా, గడ్డం బాలాజీ, కెల్లా శేఖర్, డింగి సందీప్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరా నిలిపివేత

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండలం ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాల గ్రామంలో ఉన్న విద్యుత్ ఉపకేంద్రంలో ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మత్తులు దృష్ట్యా ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని, దుమ్ముగూడెం మండలం విద్యుత్ శాఖ అధికారి ఏఈ మోహన్‌రెడ్డి తెలిపారు. పర్ణశాల ఉపకేంద్రంలో విద్యుత్ వినియోగం పెరుగుతున్న దృష్ట్యా 3.15 ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ స్థానంలో 5ఎం.వీ.ఏ ట్రాన్స్‌ఫార్మన్‌ను అమర్చడంలో భాగంగా విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు విద్యుత్ వినియోగదారులు గమనించి విద్యుత్ శాఖ అధికారులకు సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు.




# కొవ్వూరు రైల్వేలైన్‌కు బడ్జెట్ మంజూరు చేయండి

- ప్రస్తుత సీఎం, మంత్రులు ప్రత్యేక చొరవ చూపాలి
- ప్రజల నుంచి సంతకాలు సేకరించి కేంద్రానికి పంపాలి
- విలేఖరుల సమావేశంలో కొదమసింహం



*కొత్తగూడెం టౌన్, ప్రభాతవార్త:*

కొత్తగూడెం కొవ్వూరు రైల్వేలైన్ కార్యాలయంలో మంగళవారం ప్రెస్‌మీట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రైల్వేలైన్ సాధన కమిటీ కన్వీనర్ కొదమసింహాం పాండురంగాచార్యులు పాల్గొని మాటాలనడారు. తిరుపతి వెళ్లడానికి, తిరిగి వెళ్లడానికి కొవ్వూరు రైల్వేలైన్ బడ్జెట్ మంజూరు చేయించాలని అన్నారు. వాస్తవంగా 2014లోనే ఈ లైనే మంజూరైందని, కానీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒప్పందం మేరకు 14 స్టేట్ గవర్నమెంట్, 34 శాతం సెంట్రల్ గవర్నమెంట్ కట్టాలి. ఆ విధంగా రైన్ కంప్లీట్ అవుతుందని, గతంలో ఆంధ్ర, తెలంగాణ సీఎంలు జగన్‌మోహన్‌రెడ్డి, కేసీఆర్‌లు ఈ లైన్‌ను పటినంచుకోలేదని, ఇప్పుడున్న సీఎం రేవంత్‌రెడ్డి అయినా పట్టించుకొని పూర్తి చేయించాలని కోరారు. రాష్ట్ర మంత్రులు శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులు ఆంధ్రా సీఎం చంద్రబాబును కలిశారని, ఈ లైన్ గురించి వివరించారని, మరలా వెసలుబాటు చేసి చంద్రబాబు నాయుడును ఈ విషయాన్ని కోరాలని కోరుతున్నామన్నారు. అదే విధంగా శ్రీనివాసరెడినడ, సీఎంలు కంప్లీట్ అయ్యే విధంగా కేంద్రీకరించాలని, తిరుపతికి షిరిడీకి మంజూరైన రైళ్లను భద్రాచలం రోడ్‌నుంచి ప్రవేశపెట్టాలని, ప్రజల తరపున డిమాండ్ చేశారు. సంతకాల సేకరణ కూడా ప్రజల నుంచి తీసుకొని కేంద్రానికి పంపాలని కోరారు. ఈ సమావేశంలో మందుల జయరాజు, బదావత్ పవన్‌కల్యాణ్, చలం, కల్లూరి కృష్ణ, సతీష్, సుమన్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు



*కొత్తగూడెం టౌన్, ఆగస్టు 20 - ప్రభాతవార్త:*

దివంగత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను మంగళవారం కొత్తగూడెంలో ఘనంగా నిర్వహించారు. మాజీ జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, ఆళ్ల మురళి, ఎండీ రజాక్‌లు పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. యువ ప్రధానిగా దేశాన్ని శాస్త్ర సాంకేతిక రంగాల్లో ప్రపచంలోనే అగ్రగామిగా నిలిపారన్నారు. రాజీవ్‌గాంధీ 80వ, జయంతిని పురస్కరించుకొని కొత్తగూడెం మెయిన్ ఆస్పత్రి సెంటర్‌లో రాజీవ్‌గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు హాజరై పూలమాలలు, పుష్పగుచ్చాలు సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కంచర్ల, ఆళ్ల మురళి మాట్లాడుతూ.... దేశం కోసం ప్రజా సంక్షేమం కోసం ప్రాణాలు త్యాగం చేసింది కాంగ్రెస్ పార్టీ అని, కాంగ్రెస్ పార్టీకి నాయకత్వం వహించిన గాంధీజి కుటుంబం స్వర్గీయ ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీల ప్రాణాలను దేశానికి అంకితం చేశారని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం, దేశం కోసం, ప్రజా సమస్యలు, సంక్షేమం కోసం ప్రాణాలను అర్పించిన అమరజీవులు ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ అడుగుజాడల్లో పనిచేయడమే వారికి ఇచ్చే ఘనమైన నివాళి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ రజాక్, పీతాంబరం, వై.శ్రీనివాస్‌రెడ్డి, పరమేష్ యాదవ్, తలుగు అనీల్, నాయకులు సుందర్‌రాజ్, బాలప్రసాద్, సోమిరెడ్డి, జానీ, జ్యోతి ప్రకాష్, ఆకుల సుధాకర్, నాగరాజు, అక్బర్, హైమావతి, రమాదేవి, అశోక్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ కాని రైతుల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తాం

*జూలూరుపాడు, ఆగస్టు 20 - ప్రభాతవార్త:*

మండలంలో రుణమాఫీ కాని అర్హులైన రైతుల నుంచి వారం రోజులు పాటు ధరఖాస్తులు స్వీకరిస్తామని మండల వ్యవసాయ అధికారి దీపక్ ఆనంద్ అన్నారు. మంగళవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన ఆయన మండల పరిధిలోని కాకర్ల పడమటి నర్సాపురం రైతు వేదికలలో రైతుల సందేహాలను నివృతినత చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రెండు లక్షల లోపుపంట రుణాలు ఉండి రుణమాఫీ కాని రైతుల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తామన్నారు. రుణమాఫీ కాని రైతులు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, బ్యాంకు పాస్‌బుక్ తీసుకొని ఏఈవోలకు ఫిర్యాదులు అందజేయవచ్చని అన్నారు. ఏ కారణం చేత రుణమాఫీ కాలేదనే విషయాన్ని రుణమాఫీ సైట్‌లో చూసి రైతులకు తగు సలహాలను అందివ్వడం జరుగుతుందని అన్నారు. వారం రోజుల పాటు పడమటి నర్సాపురం రైతు వేదికలో ఫిర్యాదులు అందజేయవచ్చున్నారు. రేషన్ కార్డు లేక రుణమాఫీ కాని రైతులు వివరాలను ప్రభుత్వ ఆదేశాలు అందిన వెంటనే కుటుంబ నిర్ధారణ చేసి ప్రభుత్వానికి నివేదికలు అందజేస్తామన్నారు. రెండు లక్షల పైబడి రుణాలు ఉన్న రైతులు రెండు లక్షలకు పైన ఉన్న రుణాన్ని ఎప్పుడు చెల్లించాలో ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు అందిన వెంటనే తెలియజేయడం జరుగుతుందని, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతాలో పేరు ఒకేలా ఉండేలా రైతులు చూసుకోవాలన్నారు. ర్హులైన రైతులందరికీ రుణమాఫీ జరుగుతుందని, ఆందోళన చెందవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు ఎంప గౌస్, విజయభాను, లావణ్య, గోపీకృష్ణ రైతులు పాల్గొన్నారు.

## నేడు కొత్తగూడెం బంద్‌ను విజయవంతం చేయండి



*కొత్తగూడెం టౌన్, ఆగస్టు 20 - ప్రభాతవార్త:*

ఎస్సీ రిజర్వేషన్స్ వర్గీకరణకు వ్యతిరేకంగా భారతదేశ వ్యాప్తంగా బుధవారం జేఏసీ ఆధ్వర్యంలో బంద్‌కు పిలుపునిచ్చిన నేపద్యంలో కొత్తగూడెం కూడా బంద్‌ని విజయవంతం చేయాలని మాలమహానాడు నాయకులకు, కార్యకర్తలకు రాష్ట్ర సెక్రటరీ జనరల్ మధుసూధన్ రావు (చిన్ని) విజ్ఞపినత చేశారు. స్థానిక మధురబస్తీలోని మాలమహానాడు కార్యాలయంలో జరిగిన సమావేశంలో నాయకులు మేరుగు అనసూర్య, కూరపాటి రవీందర్, దార్ల లక్ష్మీలతో కలిసి ఆయన మాట్లాడారు. వర్గీకరణ వల్ల మాలలకు జరిగే అన్యాయాన్ని దృష్టిలో ఉంచుకుఒని మాలలందరూ అధిక సంఖ్యలో సమైక్యంగా బంద్‌లో పాల్గొనాలని, భవిష్యత్తులో వర్గీకరణకు వ్యతిరేకంగా నిర్విరామ పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఉదయం 9.30 గంటలకు పోస్టాఫీస్ సెంటర్ అంబేద్కర్ విగ్రహం నుంచి ఎంజీరోడ్ వరకు ర్యాలీ ఉంటుందని అన్నారు. ఈ సమావేశంలో మాలమహానాడు నాయకులు బడికల సత్యమ్మ, సలాకుల లక్ష్మీ, కొప్పుల లావణ్య, పర్సా అన్నపూర్ణ పాల్గొన్నారు.

## సింగరేణి పాఠశాలలో ఘనంగా



## వృక్షా రక్షాబంధన్

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఆగస్టు 20 - ప్రభాతవార్త:*

సింగరేణి కాలరీస్ ఉన్నత పాఠశాల కొత్తగూడెంలో పర్యావరణ సంరక్షణ కమిటీ ఆధ్వర్యంలో నేడు వృక్షారక్షాబంధన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులచే మొక్కలకు, చెట్లకు రాఖీలు కట్టించి వృక్షో రక్షతి రక్షితః అనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేలా మొక్కల్ని కుటుంబ సభ్యుల్లా భావించి వాటిని రక్షిస్తే అవి కూడా పర్యావరణాన్ని కాపాడుతూ మనల్ని రక్షిస్తాయని ప్రచారం చేసే వినూత్న ప్రయత్నం చేశారు. ఈ కార్యక్రమం సందర్భంగా హెచ్‌ఎం సాయి సుజాత మాట్లాడుతూ... విరివిగా మొక్కల్ని నాటి వాటిని సంరక్షించే బాధ్యత విద్యార్థులు తీసుకొని పర్యావరణ పరిరక్షణలో తమవంతు కర్తవ్యాన్ని నిర్వర్తించి పుడమితల్లిని గ్లోబల్ వార్మింగ్ నంచి కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డి.పూల్‌సింగ్, వనిత, మల్లీశ్వరి,

### చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## 24న నూతన ఆర్‌వోఆర్ చట్టంపై కలెక్టరేట్‌లో సదస్సు

*కొత్తగూడెం కలెక్టరేట్, ఆగస్టు20 - ప్రభాతవార్త:*

నూతన ఆర్‌వోఆర్ చట్టం - 2024పై సదస్సును నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ తెలిపారు. ఈనెల 24న సాయంత్రం 3గంటలకు కలెక్టరేట్‌లో నిర్వహించే సదస్సులో నూతన చట్టంపై సూచనలు, సలహాలను ఆహ్వానిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో సమాజహితాన్ని కాంక్షించే వారు ఎవరైనా పాల్గొని వారి సలహాలు, సూచనలు అందించవచ్చున్నారు. చట్టంలోని అంశాలకు తప్ప ఇతర అంశాలను చర్చించకూడదని, ఇతర సమస్యలుంటే ప్రజావాణిలో దరఖాస్తులను సమర్పించవచ్చని తెలిపారు.

## ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు



*జూలూరుపాడు, ఆగస్టు 20 - ప్రభాతవార్త:*

భారత మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను మంగళవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు ఘనంగా నిర్వహించారు. సెంటర్‌లో ఉన్న రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా సీనియర్ కాంగ్రెస్ నేతలు లేళ్ల వెంకటరెడ్డి, మండల అధ్యక్షుడు మంగీలాల్ నాయక్, కొదుమూరి కోటేశ్వరరావు, వేల్పుల నరసింహారావు, దుద్దుకూరు శ్రీనివాసరావు, కొలిపాక వెంకటేశ్వర్లు, మోదుగు రామకృష్ణ, పోతురాజు నాగరాజు, మద్దిశెట్టి వంశీ, ధర్మరాజుల వెంకటనారాయణ, కిషన్, అమృ, నవీన్, రాథోడ్, హలావత్ రఘు, నిమ్మటూరి కనకయ్య, నిమ్మటూరి సత్యనారాయణ, అనీల్, సురేష్‌లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ జయంతి



*రుద్రంపూర్, ఆగస్టు 20 - ప్రభాతవార్త:*

స్థానిక రామవరంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్వర్గీయ దివంగత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఏరియా ఐఎన్‌టీయూసీ ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన ప్రధానిగా ఉన్న సమయంలో దేశంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ప్రవేశపెట్టారని, దేశాన్ని ముందుకు నడిపించారని, వారి కుటుంబం కాంగ్రెస్ పార్టీ మార్గదర్శకంగా ఉన్నారు. దేశానికి ఎంతో సేవ చేసినందుకు గాను ఆయనకు భారతరత్న అవార్డు కూడా ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జానీపాషా, హరిసింగ్, దొబ్బేటి నాగేశ్వరరావు, హుస్సేన్,ల క్ష్మీనారాయణ, కొమరయ్య, సారంగపాణి, సత్యరాజు, మోహన్, రెడ్డి శ్రీనివాస్, బోలాసింగ్, సమ్మయ్య, పాషా, సంపత్, ఆయుబ్, రహీమా, శ్యాం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరుగ్యారెంటీల హామీలను వెంటనే అమలు చేయాలి



పాల్వంచ టౌన్, ఆగస్టు 20 - (ప్రభాతవార్త):
కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా పార్టీ జిల్లా నాయకుడు నిమ్మల రాంబాబు డిమాండ్ చేశారు. పాల్వంచలోని పార్టీ కార్యాలయంలో ఈ నెల 24వ తేదీన జరిగే కార్యక్రమాల వాల్ పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమలును బూచీగా చూపించి ఎన్నికల్లో గెలిచిందని, గెలిచిన వెంటనే వంద రోజుల్లో హామీలన్నీ అమలు చేస్తామని చెప్పిన రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం 200 రోజులు దాటినా హామీలను పూర్తిగా అమలు చేయడంలో పాలకులు విఫలమయ్యారని అన్నారు. తక్షణమే ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పూనెం రమేష్, భాస్కర్, వెంకటేశ్వర్లు, మర్మం పార్వతి, దినకర్, సత్యం పాల్గొన్నారు.

## నేడు పెద్దమ్మతల్లి దేవాలయంలో టెండర్ కం బహిరంగ వేలం

పాల్వంచ టౌన్, ఆగస్టు 20 - (ప్రభాతవార్త):



మండలంలోని కేశవాపురం - జగన్నాథపురం గ్రామంలో వెలిసిన శ్రీశ్రీశ్రీ పెద్దమ్మతల్లి అమ్మవారి ఆలయంలో బుధవారం ఉదయం 11 గంటలకు అమ్మవారికి చెందిన పాత కాంప్లెక్స్‌లోని షాపులను, కొత్త కాంప్లెక్స్‌లోని షాపులు, తలనీలాలు పోగుచేసుకునే లైసెన్సు హక్కులు, పూలు, పూలదండలు అమ్ముకునేందుకు, పాత షాపులు, లైసెన్సు హక్కులకు 11 నెలల కాలపరిమితితో టెండర్ కం బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఈవో రజినికుమారి ఒక ప్రకటనలో తెలిపారు. 1.9.2024 నుంచి 31.7.2025 వరకు పాత షాపులకు, కొత్తషాపులకు 3 సంవత్సరాల కాలపరిమితి అనగా 1.9.2024 నుంచి 31.8.2027 వరకు లీజులు, లైసెన్సు హకునఉకలు పొందేందుకు ఈ వేలం పాటు ఉంటుందని అన్నారు. మరింత సమాచారం కోసం 6303408458 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

## రాజీవ్ గాంధీ జయంతి

కామేపల్లి, ఆగస్టు 20 (ప్రభాతవార్త):
అనేక సంస్కరణలకు గొప్ప విధానాలకు అంకురార్పణ చేసిన మహనీయులు స్వర్గీయ మాజీ ప్రధాని, భారత రత్న రాజీవ్ గాంధీ అని మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, జిల్లా నాయకులు ఏపూరి మహేందర్‌కుమార్, మాజీ ఎంపిటిసిలు రాంరెడ్డి జగన్నాథరెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య అన్నారు కామేపల్లి, ఊట్కూర్ గ్రామాలలో మండల కాంగ్రెస్ కమిటి ఆధ్వర్యంలో మంగళవారం రాజీవ్‌గాంధీ 80వ, జయంతి కార్యక్రమాను ఘనంగా నిర్వహించారు. రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజీవ్‌గాంధీ దేశానికి ఆదర్శవంతమైన నాయకుడు, ప్రపంచం గర్వించదగ్గ నేత అన్నారు. ప్రపంచ శాంతి కోసం తన ప్రాణాలను త్యాగం చేసిన మనిషన్నారు. .ఐటీ రంగాన్ని దేశానికి పరిచయం చేసి ఆ రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందని తెలిపారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చిన రాజీవ్ సమ సమాజ స్థాపన కోసం కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు షేక్ ఫత్తే అహ్మద్, మాజీ సర్పంచ్ అజ్మీర రాందాసు నాయక్, యూత్ కాంగ్రెస్ నాయకులు దేవెండ్ల రామకృష్ణ, మాజీ ఎంపిటిసి దొడ్డిగర్ల సుందరం, అజ్మీర శివనాయక్, ముక్తి సాంబశివరావు, దొడ్ల వేణు, రాయల లక్ష్మయ్య, కొర్ర రాములు, అజ్మీర కృష్ణనాయక్, మాజీ సర్పంచ్ కొడెం సులోచన. జి. బుచ్చిరాములు, నూకల శ్రీను, తూమూలూరి ముత్తయ్య, గండు సాగర్, భూక్యా సీతారాములు, బత్తుల నాగరాజు, తంగేళ్లపల్లి తిరుపతయ్య, ఆలోత్ మోహన్, ఎస్‌కె మధార్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## మహోన్నత వ్యక్తి రాజీవ్‌గాంధీ: కొత్వాల



పాల్వంచ టౌన్, ఆగస్టు 20 - (ప్రభాతవార్త):
భారతదేశ ఖ్యాతిని సాంకేతిక రంగంలో దేశ విదేశాల్లో అంతర్జాతీయంగా ఇనుమడింపజేసిన మహోన్నత వ్యక్తి రాజీవ్‌గాంధీ అని డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. దేశ మాజీ ప్రధాని, భారతరత్న, దివంగత రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం పలు కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక రాజీవ్ కూరగాయల మార్కెట్‌లోని రాజీవ్‌గాంధీ విగ్రహానికి కొత్వాల పూలమాల వేసి నివాళులర్పించారు. బర్త్ డే కేక్ కట్ చేసి, స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, కొండం వెంకన్న, నూకల రంగారావు, ఎస్‌ఏ జలీల్, బద్ది కిషోర్, జమ్ముల సీతారాంరెడ్డి, ఎస్‌వీఆర్‌కే ఆచార్యులు, దొప్పలపూడి సురేష్, కాల్వ భాస్కర్, కాపర్తి వెంకటాచారి, కనగాల నారాయణ, చింతా నాగరాజు, వాసుమళ్ల సుందర్‌రావు, బత్తుల వెంకటేశ్వరరావు, దారా చిరంజీవి, పులి సత్యనారాయణ, పైడిపల్లి మహేష్‌లు పాల్గొన్నారు.

### మున్సిపాలిటీలో దోమల మందు పిచికారి చేయించాలి

పాల్వంచ టౌన్, ఆగస్టు 20 - (ప్రభాతవార్త):



పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని దోమల నివారణ కోసం పిచికారి చేయించాలని, పారిశుద్ధ్యపనులు వెంటనే చేయించాలని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి భూక్యా రవినాయక్ డిమాండ్ చేశారు. విహార యాత్రకు వచ్చే వారు డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, రకనత కణాలు ప్లేట్‌లెట్ పడిపోవడం ఈ రోగాలకు బలి అవుతున్న ప్రజలు రెండు రోజులు జ్వరం వస్తే మూడో రోజు చనిపోయి రోడ్ల మీద ఫ్లెక్సీల రూపంలో దర్శనం ఇస్తున్నాయని, అధికారులు పారిశుద్ధ్యంపై దృష్టి సారించాలని అన్నారు. దోమల మందు కొట్టాల్సిన సిబ్బంది ఈరోజుకు కూడా ఒక్కసారి కూడా దోమల మందు కొట్టడం లేదని, బ్లీచింగ్ పౌడర్ ప్రతిరోజు చల్లాల్సి ఉండగా ప్లాట్ల ఓనర్లకు లెటర్ పంపియట్లేదని, పాల్వంచ టౌన్‌లో ఇండస్ట్రీలు వల్ల అది నవభారత్ ఏపీ స్టీల్, కేటీపీఎస్ పవర్ పాలనంట్ కంపెనీల సీఎస్ఆర్ ఫ్రెండ్స్ నిధుల్లో కూడా పాల్వంచ డెవలప్‌మెంట్‌కు ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టే పరిస్థితి లేదని, దోమల మందు వెంటనే పిచికారి చేయించి ప్రజలను కాపాడాలని కోరారు.

### రుణమాఫీకి తిరిగి ధరఖాస్తు చేసుకోవాలి



పాల్వంచ టౌన్, ఆగస్టు 20 - (ప్రభాతవార్త):
ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఉండి మూడు దఫాలుగా జరిగిన రుణమాఫీల్లో మాఫీ కాని రైతులు, లబ్దిదారులు తిరిగి ధరఖాస్తులు చేసుకునేలా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. స్థానిక పాత ఆర్డీవో కార్యాలయం ఆవరణలో ఉన్న వ్యవసాయశాఖ కార్యాలయాన్ని మంగళవారం సందర్శించారు. ధరఖాస్తులను ఏవోకు ఇవ్వాలని ఆదేశాలతో రైతులు ఏవో శంభోశంకర్‌కు ధరఖాస్తులు ఇస్తున్న నేపద్యంలో కొత్వాల వెళ్లి ప్రక్రియను పరిశీలించారు. రైతు తన పట్టాదారు పాస్‌బుక్, రేషన్ కార్డు విడిగా సమర్పించాలని, రూ.2 లక్షల అప్పు దాటిన రైతులు ఎక్కువ రుణం చెల్లిస్తే వారికి రూ.2 లక్షల రుణమాఫీ వర్తిస్తుందని అన్నారు. రైతులు నేటి నుంచి ఈ నెల 30వ తేదీ వరకు వ్యవసాయశాఖ కార్యాలయంలో రుణమాఫీకై ధరఖాసునత చేసుకోవచ్చని అన్నారు. రైతులకు ఏమైనా సందేహాలు ఉంటే వ్యవసాయశాఖ అధికారులను సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడీపటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, ఎస్‌వీఆర్‌కే ఆచార్యులు, కాపర్తి వెంకటాచారి, చింతా నాగరాజు, వాసుమల్ల సుందర్‌రావు, దారా చిరంజీవి, పులి సత్యనారాయణలు పాల్గొన్నారు.




పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ

## మంత్రి పొంగులేటికి ఎంఎన్‌ఎంల వినతి



ములకలపల్లి, ఆగస్టు 20, (ప్రభాతవార్త):
మండల పర్యటనకు వచ్చిన తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి మండలంలోని సెకెండ్ ఎఎన్‌ఎంలు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం వినతిపత్రం అందజేశారు. సెకెండ్ ఎఎన్‌ఎంలను రెగ్యులర్ చేసి సర్వీస్ క్రమబద్ధీకరణ చేయాలని, వేతనం రూ.58వేలు ఇవ్వాలని, ఇన్సూరెన్స్, పిఎఫ్, హెల్త్ కార్డులు ఇవ్వాలని కోరుతూ ఎఐటియుసి సెకెండ్ ఎఎన్‌ఎం యూనియన్ జిల్లా కార్యదర్శి బానోత్ ప్రియాంక పొంగులేటికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అనిత, జ్యోతి, అరుణ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## సైడ్ డైవర్షన్ రహదారి నిర్మించాలని పొంగులేటికి వినతి



ములకలపల్లి, ఆగస్టు 20, (ప్రభాతవార్త):
మండలంలోని తాళ్ళపాయికు సైడ్ డైవర్షన్ రహదారి నిర్మించాలని కోరుతూ పంచాయతీ ప్రజలు గద్దం ఉదయ్, వగ్గెల వీరాస్వామి, కీసరి కృష్ణ, కొండ్రు అనిల్‌లు మండల పర్యటనకు వచ్చిన తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఇటీవల వరదలకు కోతకు గురికావడంతో ఏడు గ్రామాల ప్రజలు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారని తాత్కాలికంగా నిర్మించిన ఐరన్ వంతెన పూర్తిగా కృంగిపోయిందని, ద్విచక్రవాహనాలు వెళ్ళడానికి చాలా ఇబ్బందిగా ఉందని తెలిపారు.

## ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి

కామేపల్లి, ఆగస్టు 20 (ప్రభాతవార్త):
ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల సహాయ కార్యదర్శి ఎన్‌వి రాకేష్ డిమాండ్ చేశారు. హామీలు అమలు కోరుతూ ఈనెల 22న రాష్ట్ర రాజధానిలో ఇందిరా పార్క్ వద్ద నిర్వహిస్తున్న ధర్నా విజయవంతం కోరుతూ రూపొందించిన ప్రచార పోస్టర్లను కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయంతోపాటు నూతన రేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలనాయకులు చల్లా రాజు, రాము, దాసు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## వార్త కథనానికి స్పందించిన ప్రజాసంఘాలు -పసికందు మరణానికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

మంగళవారం వార్త జాతీయ దినపత్రికలో ప్రచురితమైన చరిత్రంతా శిశు హత్యలే అనే శీర్షికన ప్రచురితమైన కథనానికి ప్రజా సంఘాలు, కులసంఘాలు స్పందించాయి. చింతూరుకు చెందిన ఒక మహిళకు అబార్షన్‌కు చట్టవిరుద్ధంగా కీలక పాత్ర వహించిన ప్రముఖ ప్రైవేటు ఆసుపత్రి యాజమాన్యంపై చర్యలు తీసుకుని ఆ యొక్క హాస్పిటల్‌ను సీజ్ చేయాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ డివిజన్ అధ్యక్షుడు సోంది మల్లుదొర, సీపీఐ(ఎం.ఎల్) పార్టీ నాయకులు, తదితర ఆదివాసీ సంఘాలు, కులసంఘాలు డిమాండ్ చేశాయి. కారం సిద్ధు అనే వ్యక్తి గత రెండు సంవత్సరాల నుంచి ఆ మహిళను ప్రేమించిన క్రమంలో గర్భం దాల్చడంతో సిద్ధు కుటుంబీకులు సదరు గర్భవతికి మాయమాటలు చెప్పి అబార్షన్ చేయించి ఆ పసికందును భద్రాచలం బ్రిడ్జి కింద కనికరం లేకుండా పడేశారని, ఇటువంటి దారుణానికి ఒడిగట్టిన కారం సిద్ధును, అతని కుటుంబసభ్యులను, ప్రైవేటు ఆసుపత్రి యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకుని, బాధితురాలికి న్యాయం చేయాలని కోరారు. అదేవిధంగా ఈ పాపానికి ఒడిగట్టిన ఆసుపత్రి యాజమాన్యంపై గతంలో కూడా అనేక ఆరోపణలు ఉన్నా కూడా వైద్యాధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని వాపోయారు. ఈ విషయాన్ని ఐటిడిఏ పీవోకు చరవాణి ద్వారా సంప్రదించి ఫిర్యాదు చేశామని, ఆసుపత్రి యాజమాన్యంపై విచారణ జరిపించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలియజేశారు.

## ధరల పట్టికను రెండుభాషల్లో ప్రదర్శించాలి

### -సాధారణ ప్రసవాలు జరిగేలా డాక్టర్లు కృషి చేయాలి

### -జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్




*ప్రభాతవార్త,సూర్యాపేట:*

ప్రతి హాస్పిటల్ వారం రోజుల్లో హాస్పిటల్ కన్సల్టేషన్ ఫీజు వివరాలు, టెస్ట్ ప్రకారం చారినర్జు రేట్ వివరాలు, సిబ్బంది వివరాలతో కూడిన బోర్డులను హాస్పటల్ ముందు బాగంలో ప్రదర్శించాలని జిల్ల కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లాలోని ప్రైవేట్ హాస్పిటల్ యజమానులు, డాక్టర్‌లతో కలెక్టర్, జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్.లతతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. బోర్డులను తెలుగు, ఇంగ్లీష్ భాషలలో ప్రవేశంలోనే ప్రదర్శించాలని హాస్పిటల్ యజమానులకు, డాక్టర్లకు సూచించారు. గైనకాలజిస్టులు తమదగ్గరికి వచ్చే గర్భావతులకు జెనిటిక్స్ సమస్యలు, పోషకాలుతో కూడిన ఆహారంపై పలు సూచనలు ఇవ్వాలని, తల్లి బిడ్డ క్షేమంగా ఉంటారని అన్నారు. ప్రభుత్వ హాస్పిటల్స్‌లో కన్నా ప్రైవేట్ హాస్పిటల్స్‌లో సీజేరియన్ల ద్వారా ప్రసవాలు అయ్యే విధంగా ప్రైవేట్ హాస్పిటల్స్ డాక్టర్లు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు. హాస్పిటల్ వారు 3 సంవత్సరాల వరకు మెడికల్ రికార్డ్స్ భద్రపరచాలని కలెక్టర్ సూచించారు. సేవాభావ దృక్పదంతో వైద్యం చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డిఎంహెచ్ఓ కోటాచలం, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ సూపరిటీడెంట్ డాక్టర్ శ్రీకాంత్, డిసిహెచ్ఎస్ డాక్టర్ వెంకటేశ్వర్లు, ప్రైవేట్ హాస్పిటల్స్ యాజమాన్యం, డాక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భారత్‌బంద్‌ను విజయవంతం చేయాలి

*మరిపెడ,ఆగస్టు20,ప్రభాతవార్త*

మాలల హక్కుల కోసం తలపెట్టిన భారత్‌బంద్‌ను విజయవంతం చేయాలని మాలల మండల అధ్యక్షుడు గుమ్మిడెల్లి ప్రభాకర్ పార్టీ శ్రేణులను కోరారు. మంగళవారం మున్సిపాలిటి కేంద్రంలోని ఆర్ అండ్ బి అతిథి గృహం ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మాల, మాదిగలంతా ఒక కుటుంబంలా కలసిమెలసి ఉంటున్నామన్నారు. ఏబిసిడి వర్గీకరణతో ఇరు వర్గాల మధ్య తగాదాలు పెట్టవద్దన్నారు.

## విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి



*మధిరరూరల్, ఆగస్టు 20, ప్రభాతవార్త:*

మెనూ ప్రకారం పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్నభోజనం అందించాలని మండల విద్యాశాఖ అధికారి వై.ప్రభాకర్ సూచించారు. మంగళవారం మండల పరిధిలోని మాటూరు ఉన్నత పాఠశాలలో కిచెన్ గార్డెన్‌ను ఆయన సందర్శించి పరిశీలించారు. మొక్కల ఎదుగుదల కోసం ప్రత్యేకంగా మట్టిని తోలించడమేకాకుండా పాఠశాల విద్యార్థులతో కమిటీ ఏర్పాటుచేసి వాటి సంరక్షణ కోసం పెన్సింగ్ ఏర్పాట్లు చేసినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చెరుపల్లి శ్రీహరిని, ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. వర్షాకాలం తర్వాత కూడా ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ పాఠశాల ఆఖరి పనిదినం వరకు కూడా కిచెన్ గార్డెన్‌ను ఇదేవిధంగా కొనసాగించాలని సూచించారు. అనంతరం పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి మధ్యాహ్నభోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల విద్యార్థులకు రుచికరమైన భోజనం తయారుచేస్తున్న అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ వెంకట్రావమ్మను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు దీవి కృష్ణమాచార్యులు, సంక్రాంతి శ్రీనివాసరావు, మేడేపల్లి శ్రీనివాసరావు, రెంటపల్లి భాగ్యశ్రీనివాసరావు, షేక్.ఇబ్రహీం, ఎల్.రవికుమార్, ఎం.ప్రసాద్ పాల్గొన్నారు.

## రైతులందరికి రుణమాఫీ చేయకుంటే ఉద్యమిస్తాం



*మధిరరూరల్, ఆగస్టు 20, ప్రభాతవార్త:*

అర్హులైన రైతులందరికి రుణమాఫీ అందించకుంటే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని అఖిల భారత కిసాన్ సభ(ఏఐకేఎస్) రైతుసంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు పాపినేని రామనర్సయ్య, మందా సైదులు హెచ్చరించారు. షరతులు లేకుండా రైతులందరికి రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం మధిరలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రూ.రెండులక్షలు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక రైతులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. రుణమాఫీ సమయానికి సగంమంది రైతులను అనర్హులుగా ప్రకటించటం దురదృష్టరమన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులందరికి రుణమాఫీ అందించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. రేషన్‌కార్డు షరతు తీసివేయాలని, రూ.రెండులక్షలపైచిలుకు రుణాలకు ప్రభుత్వమే ముందు రుణమాఫీ డబ్బులు జమచేయాలని, వెంటనే సాంకేతిక లోపాలు సవరించి మిగిలిపోయిన రైతులందరికి ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ అమలుచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు శీలం నర్సింహారావు, మద్దాల ప్రభాకర్, పడకంటి మురళీ, మందడపు ఉపేంద్ర, పుచ్చకాయల కిషోర్, వూట్ల శంకర్‌రావు, బాజినేని వెంకటనర్సయ్య, అమరవాది మోహన్‌రెడ్డి, మోహన్‌రావు, పాల్గొన్నారు.

## రుణమాఫి కాలేదని రైతుల ఆందోళన

*బయ్యారం,ఆగస్టు20,ప్రభాతవార్త*

మండల రైతులు రుణమాఫి విషయంలో సిఎం రేవంత్‌రెడ్డి స్పందించి చొరవ తీసుకొని రుణమాఫిని సక్రమంగా అమలు చేయాలని మంగళవారం రైతులు మండలకేంద్రంలో రాస్తారోకో నిర్వహించి ఆందోళన చేపట్టారు. బ్యాంకు అధికారులు రైతుల పేర్లు పంపించే విషయంలో అవకతవకలు జరిగి సాంకేతిక సమస్యల వల్ల బయ్యారం మండల రైతుల రుణమాఫి విషయంలో అన్యాయం జరిగిందన్నారు. అదేవిధంగా రేషన్‌కార్డు ప్రకారం రైతు కుటుంబానికి రెండు లక్షల కంటే పైన ఉన్న రుణాలను కట్టాలనే షరతులు కాకుండా రెండు లక్షల వరకు రుణమాఫి చేసి రైతులకు న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## ప్లాస్టిక్ వస్తువుల వాడకాన్ని తగ్గించుకోవాలి

*మధిరరూరల్, ఆగస్టు 20, ప్రభాతవార్త:*

భవిష్యత్ తరాలు సుఖసంతోషాలతో కొనసాగాలంటే ప్లాస్టిక్ వస్తువుల వాడకం తగ్గించుకోవాలని మండల విద్యాశాఖ అధికారి వై.ప్రభాకర్ సూచించారు. మంగళవారం స్థానిక టీవీఎం పాఠశాల విద్యార్థులకు హిందీ పండిట్ చాంద్‌బేగం ఆధ్వర్యంలో పనికిరాని ప్లాస్టిక్ బాటిల్స్‌ను వృథాగా పారవేయకుండా వాటిసహాయంతో ఫ్లవర్ బొకేలు, బోధనోపకరణ వస్తువులు తయారీపై శిక్షణనిచ్చారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ ప్లాస్టిక్ వస్తువులు భూమిలో కలవడానికి వందల సంవత్సరాలు పడుతుందని, అటువంటి ప్లాస్టిక్ వస్తువుల వాడకం తగ్గించుకొని వాటిని ఇతర వస్తువుల తయారీకి వాడుకోవాలని, ఇలా ప్లాస్టిక్ వస్తువుల సహాయంతో బోధనోపకరణాలు తయారుచేస్తున్న హిందీ పండిట్ చాంద్‌బేగంను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సొంతఖర్చులతో కాల్వకు మరమ్మతులు



*మధిరరూరల్, ఆగస్టు 20, ప్రభాతవార్త:*

మధిర మునిసిపాలిటీలోని 19వ వార్డులో సీసీ రోడ్డు దెబ్బతిని రోడ్డుపక్కనున్న కాల్వలో రాళ్లు పేరుకుపోయి నీళ్లు నిలిచిపోతుండటంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఈ సమస్యను తెలుసుకున్న ఐఎన్‌టీయూసీ మధిర మండల అధ్యక్షుడు కోరంపల్లి చంటి మంగళవారం సొంత ఖర్చులతో సీసీ రోడ్డును పగులగొట్టి కాల్వకు మరమ్మతులు చేయించారు. కాల్వకు మరమ్మతులు చేయించిన చంటికి స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముంగి రాములు, నాగరాజు, మునిసిపాలిటీ మేస్త్రీ ఉద్దండు, 19వ వార్డు మునిసిపల్ ఇన్‌చార్జ్ రవి, తోట గోపి, శంకరశెట్టి శ్రీకాంత్, చింతల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## మధిర ఏడీఏగా విజయ్‌చంద్ర

*మధిరరూరల్, ఆగస్టు 20, ప్రభాతవార్త:*

మధిర వ్యవసాయశాఖ ఏడీఏగా విజయచంద్ర నియమితులయ్యారు. గతంలో ఇక్కడ ఏడీఏగా పనిచేసిన కొంగర వెంకటేశ్వరరావు ఖమ్మం అర్బన్‌కు బదిలీ కాగా ఆయన స్థానంలో కూసుమంచిలో ఏడీఏగా పనిచేస్తున్న విజయచంద్ర మధిరకు రానున్నారు. గత ఐదు సంవత్సరాలపాటు ఏడీఏగా పనిచేసిన వెంకటేశ్వరరావు తన పనితీరుతో ఇటు రైతులతోపాటు అటు ప్రజాప్రతినిధుల మన్ననలు పొందారు. రైతులకు ట్రాక్టర్లతోపాటు ఆయిల్ ఇంజన్లు, కరెంట్ మోటార్లు, వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలను సబ్సిడీపై అందించే విషయంలో మధిరను జిల్లాలో ముందంజలో నిలిపారు.

## పెండింగ్ లో ఉన్న రోడ్ల పనులు పూర్తి చేయాలి

*కొత్తగూడ ఆగస్టు 20 ప్రభాతవార్త*

మండలంలో పెండింగ్లో ఉన్న రహదారులు పనులను త్వరతిగతిన పూర్తిచేయాలని బిజెపి జిల్లా నాయకులు వాసం సారయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంపూర్తిగా ఉన్న పలురోడ్లను పరిశీలించారు. ఏజెన్సీ ప్రాంతంలో రోడ్ల స్థితి అతి దారుణంగా ఉందని మంజూరు అయిన పనులు కొంత మేరకే చేసి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు.అధికారులు స్పందించి పూర్తిస్థాయిలో రహదారుల పనులు చేపట్టాలని కోరారు.అంతే కాకుండా మండల కేంద్రం నుండి మహబూబాబాద్ జిల్లా కు వెళ్లే రహదారి,మరియు నర్సంపేట పట్టణానికి వెళ్లే రహదారులను డబుల్ రోడ్డు వేయాలని డిమాండ్ చేశారు.

# పనిప్రదేశాల్లో రక్షణ తప్పనిసరి

**- బొగ్గు ఉత్పత్తికి నిర్దిష్టమైన ప్రణాళిక తయారుచేసుకోవాలి**

**- యాంత్రికశక్తిని సంపూర్ణంగా వినియోగించుకోవాలి**

**- మణుగూరు ఏరియాలో పర్యటించిన డైరెక్టర్(పీపీ) జి.వెంకటేశ్వరరెడ్డి**




**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 20 :** భవిష్యత్ అవసరాల దృష్ట్యా బొగ్గు ఉత్పత్తికి నిర్ధిష్టమైన ప్రణాళికలు తయారుచేసుకోవాలని, పనిప్రదేశాలలో రక్షణ తప్పనిసరని సింగరేణి సంస్థ డైరెక్టర్(పీపీ) జి.వెంకటేశ్వరరెడ్డి అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు ఏరియాలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా పీకేఓసీ-2, పీకేఓసీ-4 గనులను సందర్శించి బొగ్గు ఉత్పత్తి, ఓబీ వెలికితీత ప్రక్రియను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడు తూ.. బొగ్గు ఉత్పత్తి ప్రక్రియలో యాంత్రికశక్తిని సంపూర్ణంగా వినియోగించుకోవాలన్నారు. 2024-25 వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 126.5లక్షల టన్నులను సాధించాలని అన్నారు. వర్షాలు పడుతున్నందున ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, బొగ్గు ఉత్పత్తికి ఆటంకం కలగకుండా ఓసీ క్వారీల్లోని వర్షపునీటిని డిపార్ట్‌మెంట్, ఔట్‌సోర్సింగ్ ద్వారా బయటికి పంపేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని మోటార్లు కండీషన్లో ఉండేలా సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా జీఎం దుర్గం రామచందర్, పీకేఓసీ పీవో లక్ష్మిపతిగౌడ్, ఏరియా ఇంజనీరు ఆర్.శ్రీనివాస్, డీజీఎం(ఐఈడీ) కె.వెంకట్రావు, ప్రాజెక్టు ఇంజనీరు వీరభద్రుడు, సురేష్, రమణారెడ్డి, షబ్బీరుద్దీన్ పాల్గొన్నారు.



# అందంగా ముస్తాబైన భక్తరామదాసు ఆడిటోరియం







**-కనువిందు చేస్తున్న భక్తరామదాసు తైలవర్ణ చిత్రాలు**

**-నేడు మంత్రి పొంగులేటి చేతుల మీదుగా ప్రారంభం**

**-మంత్రి తుమ్మల శంకుస్థాపన**

**-మంత్రి పొంగులేటి ప్రారంభం**

**నేలకొండపల్లి, ఆగస్టు 20 ప్రభాతవార్తః** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయం నిర్మాత, పరమ భక్తాగ్రేసరుడు, ప్రముఖ వాగ్గేయకారుడు భక్తరామదాసు (కంచర్ల గోపన్న) జన్మస్థలమైన నేలకొండపల్లి లోని భక్తరామదాసు ధ్యాన మందిరం ఆవరణ నందు దాదాపు రూ.2.30కోట్లు వ్యయంతో నూతనంగా నిర్మించిన భక్తరామదాసు ఆడిటోరియం నిర్మాణం అందంగా ముస్తాబైంది. కొత్తగా నిర్మించిన భక్తరామదాసు ఆడిటోరియం కొత్త సొగసులతో సుందరంగా రూపొందింది. ఈ నూతన ఆడిటోరియంను ఈ నెల 21వ తేదీ ఉదయం 10గంటలకు రాష్ట్ర రెవెన్యూ,గృహనిర్మాణ, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించనున్నారు. తొలుత ఆడిటోరియం నిర్మాణ పనులు కొంత జాప్యం జరిగినప్పటికి ఆతర్వాత పనులు కొంత వేగం పుంజుకున్నాయి. ఇక్కడి భక్తరామదాసు ధ్యాన మందిరం నందు జరిగే జయంతి. ఆరాధనోత్సవాలు జరుపుకునేందుకు సరియైన వేదికలు, వసతులు లేకపోవడంతో ధ్యాన మందిరం ఆవరణలోనే భక్తరామదాసు కీర్తనల కచేరీలు, ఇతర కళాప్రదర్శనలు తాత్కాలిక వేదికలు ఏర్పాటు చేసి గత కొన్నేళ్ళుగా నిర్వాహకులు నిర్వహిసు_్తన్నారు. 1955లో ఇక్కడి భక్తరామదాసు జన్మస్థలం నందు భక్తరామదాసు ధ్యాన మందిరం నిర్మాణ పనులు ప్రారంభమై 1961లో పూర్తి అయ్యాయి. అప్పటి నుంచి భక్తరామదాసు జయంతి, ఆరాధనోత్సవాలు మందిరం ఆవరణలోనే నిర్వాహకులైన భక్తులే నిర్వహిస్తూ వస్తున్నారు. అయితే, 2000 సంవత్సరంలో ఇక్కడి భక్తరామదాసు ధ్యాన మందిరం కొంత ఆధునీకరణ చేసారు. స్థానిక భక్తులు, ప్రజల అభ్యర్దన మేరకు గత 2017లో అప్పటి రాష్ట్ర ఆర్అండ్‌బి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక చొరవతో భక్తరామదాసు ఆడిటోరియం నిర్మాణం కొరకు రూ.2.30 కోట్ల నిధులు మంజూర్ చేసారు. ఆతర్వాత 2018లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భక్తరామదాసు ఆడిటోరియం నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేసారు. ఈ ఏడాది ఫిబ్రవరి 12వ తేదీ నుంచి 14వ తేదీ వరకు జరిగిన భక్తరామదాసు 391వ జయంతి ఉత్సవాలను ఇక్కడ నిర్మించే నూతన భక్తరామదాసు ఆడిటోరియం నందు జరపాలని అప్పటి జిల్లా కలక్టర్ వి.పి.గౌతమ్ భావించారు. అయినప్పటికి ఆశించిన స్ధాయిలో ఆడిటోరియం నిర్మాణ పనులు జరగకపోవడంతో ఆవరణలోనే ఏర్పాటు చేసిన వేదికలో జయంతి ఉత్సవాలను నిర్వహించాల్సి వచ్చింది. అయితే, ప్రస్తుతం ఇక్కడ నూతనంగా నిర్మించిన భక్తరామదాసు ఆడిటోరియం నందు భద్రాచలం లోని శ్రీసీతారామచంద్ర స్వామి దేవాలయం, ఆదేవాలయంతో భక్తరామదాసుకు ఉన్న అనుభందాన్ని, ఇతర ఘట్టాలను గుర్తు చేసే విధంగా ఆడిటోరియం గోడల పైన బొమ్మలతో ఆయా ఇతివృత్తాలను అందంగా తీర్చిదిద్దారు. భక్తులను, పర్యాటకులను ఆకర్షించే విధంగా తైలవర్ణ చిత్రాలను అందంగా రూపొందించారు. ఈ గోడల పైన చిత్రీకరించిన అందమైన బొమ్మల కళారూపాలకు దాదాపు రూ.10లక్షలు వ్యయం అయ్యిందని ప్రచారం జరుగుతోంది. ఈ నూతన ఆడిటోరియం నందు దాదాపు 500 మంది భక్తులు కూర్చుని కచేరీలను, కళారూపాల ప్రదర్శనలను తిలకించే విధంగా అధికారులు ఏర్పాట్లు చేసారు. నూతన భక్తరామదాసు ఆడిటోరియం నిర్మాణం పూర్తి అయ్యింది. మరి కొన్ని పనులు అసంపూర్తిగా ఉన్నట్లు భక్తుల ఆరోపణలు చేస్తున్నారు. అయితే, ఈ భక్తరామదాసు నూతన ఆడిటోరియం పై భాగంలో సోలార్ సిస్టం ఏర్పాటు చేసేందుకు భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయం అధికారులు ప్రతిపాదనలు సిద్దం చేస్తున్నట్లు తెల్సింది. ఏది ఏమైనా భక్తరామదాసు నూతన ఆడిటోరియం నిర్మాణంతో భక్తరామదాసు ధ్యాన మందిరంకు నవ్య శోభను సంతరించుకుంది. ఈ నూతన ఆడిటోరియం నిర్మాణంతో భక్తరామదాసు ధ్యాన మందిరంకు కొత్త వెలుగులతో భక్తులకు, పర్యాటకులకు కనువిందు చేయనున్నది.



## ఓటరు జాబితా ప్రక్రియ షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలి

**సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్**

**ఖమ్మం, ఆగస్టు 20, ప్రభాతవార్త:** ఓటరు జాబితా సవరణ 2025 ప్రక్రియ షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవిన్యూ అధికారులతో ఓటరు జాబితా సవరణ, ప్రజావాణి అర్జీల పరిష్కారంపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కు పొందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ నెల 20నుండి 18 వరకు అక్టోబర్ వరకు బూత్ స్థాయి అధికారులచే హౌజ్‌తో హౌజ్ వెరిఫికేషన్, పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్, సెక్షన్ల రికాస్టింగ్ తదితర ప్రక్రియలు పూర్తయ్యేలా చూడాలన్నారు. 19 అక్టోబర్ నుండి 28 అక్టోబర్ వరకు ఫార్మాట్ 1 నుండి 8వరకు ఇంటిగ్రేటెడ్ డ్రాఫ్ట్ రోల్ తయారు చేయాలన్నారు. 29 అక్టోబర్‌న ఇంటిగ్రేటెడ్ డ్రాఫ్ట్ ఎలక్టోరల్ రోల్ పబ్లికేషన్ చేయాలన్నారు. 29 అక్టోబర్ నుండి 28 నవంబర్ వరకు అభ్యంతరాలు స్వీకరించాలని, 24 డిసెంబర్‌లోగా అభ్యంతరాల పరిష్కారం చేపట్టాలని, 6 జనవరి 2025న తుది ఎలక్టోరల్ రోల్ పబ్లికేషన్ చేయాలని కలెక్టర్ తెలిపారు. బూత్ స్థాయి అధికారుల ఖాళీలు ఉంటే వెంటనే ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. నియామకంలో మార్గదర్శకాలు పాటించాలన్నారు. ఇంటింటి ధ్రువీకరణలో జాగ్రత్తలు తీసుకోవాలని, 10 మంది కంటే ఎక్కువ ఉన్న ఇంట్లో కొత్త వారి నమోదు, లేని వారి తొలగింపు, నిబంధనల మేరకు చేయాలన్నారు. కొత్త ఓటర్ల నమోదులో 1 జనవరి 2025 నాటికి 18సంవత్సరాలు నిండే వారిని పరిగణనలోకి తీసుకోవాలన్నారు. దరఖాస్తుల ఆమోదం తిరస్కరణలకు సంబంధించి ఆధారాలు పటిష్టంగా ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రాలు ప్రైవేటు భవనాల్లో ఉన్నవి, ప్రభుత్వ భవనాల్లో ఉండి శిధిలావస్తలో ఉన్నవి, ఓటర్లకు 2కి.మీ దూరంలో ఉన్న పోలింగ్ కేంద్రాల మార్పుకు సంబంధించి ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. అక్జిల్లరి పోలింగ్ కేంద్రాలను కొత్త పోలింగ్ కేంద్రాలుగా ప్రతిపాదనలు పంపాలన్నారు. దరఖాస్తుల పరిష్కారం పెండింగ్‌లో లేకుండా చూడాలన్నారు. మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమానికి స్పందన బాగుందని, కలెక్టరేట్‌కు వచ్చే అర్జీలు చాలా తగ్గాయని కలెక్టర్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అర్జీల సమర్పణ పెరిగిందని, నమ్మకంతో వచ్చే అర్జీదారులకు న్యాయం చేయాలని ఆయన అన్నారు. ప్రజావాణిలో మండల స్థాయి అధికారులు తప్పక హాజరుకావాలని, హాజరు నివేదికలో అధికారి స్థాయి పొందుపర్చాలని ఆయన తెలిపారు. శుక్రవారం కల్లా వచ్చిన అర్జీల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. అర్జీదారులు అధికారుల స్పందనతో సంతప్తి చెందేలా చూడాలని ఆయన అన్నారు. మండల అభివృద్ధి అధికారి కార్యాలయాల్లో ప్రజాపాలన కౌంటర్ల పునరుద్దరణ చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్, ఇంచార్జి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం.రాజేశ్వరి, కల్లూరు ఆర్డీవో ఎల్ రాజేందర్ జిల్లాలోని తహశీల్దార్లు, నాయబ్ తహశీల్దార్లు, సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## విజేత ఫౌండేషన్ ద్వారా కరాటే విద్యార్ధిని అభినయశ్రీకి ఆర్థిక చేయూత

**ఖమ్మం కల్చరల్, ఆగస్టు 20, ప్రభాతవార్త:** జిల్లాలోని ముదిగొండ కేజీబీవిలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న చల్లగొండ అభినయశ్రీ కరాటే బ్లాక్ బెల్టలో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఈ నెల 30 నుంచి సెప్టెంబర్ 9 వరక  జరిగే అంతర్జాతీయ స్థాయిలో జరిగే కరాటే పోటీలకు నేపాల్‌లో పాల్గొనేందుకు అభినయశ్రీ ఎంపిక కావడం జరిగింది. చిన్న తనంలోనే తండ్రిని కోల్పోయిన అభినయశ్రీ అటు చదువు ఇటు కరాటేలో ఉత్తమ ప్రతిభ కనపర్చడం అభినందనీయం అని , నేపాల్‌లో జరిగే కరాటే పోటీలలో పాల్గొనేందుకు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న జిల్లా మహిళా ప్రాంగణ అధికారిణి వేల్పుల విజేత వ్యక్తిగతంగా తను వంతు ఆర్ధిక సహాయంగా పదివేల రూపాయలు మంగళవారం మహిళ్యా ప్రాంగణంలో అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా ప్రాంగణ అధికారిణి వేల్పుల విజేత మాట్లాడుతూ రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అభినయశ్రీ నేపాల్‌లో జరిగే కరాటే పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా, రాష్ట్ర, దేశ ప్రతిష్టను మరింత పెంపొందించే విధంగా పోటీపడి అంతర్జాతీయ స్దాయిలో గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు. అదే విధంగా అభినయశ్రీ కరాటే శిక్షకుడు రామకృష్ణ కృషిని అభినందించారు.

# వసతి గృహ సంక్షేమ అధికారులు విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలి

## అదనపు కలెక్టర్ డి.మధుసూదన్

**ఖమ్మం,ఆగస్టు20, ప్రభాతవార్త:** వసతి గృహ సంక్షేమ అధికారులు జాబ్ చార్ట్ ప్రకారం తమ విధులు సమర్ధవంతంగా నిర్వర్తించాలని అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో వివిధ సంక్షేమ శాఖల వసతి గృహాల సంక్షేమ అధికారులతో వసతి గృహాల నిర్వహణపై అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వసతి గృహాల్లో వసతి పొందుతున్న విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దే బాధ్యత సంక్షేమ అధికారులపై ఉందన్నారు. విద్యార్థుల బాగోగులు చూస్తూ వారిని జాగ్రత్తగా తమ పిల్లల్లా చూసుకోవాలన్నారు. సంక్షేమ అధికారులు ప్రధాన కార్యస్థానంలో ఉండాల న్నారు. ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం సూచించిన సమయంలో తప్పక వసతి గృహంలో ఉండాలన్నారు. విద్యార్థుల రోజువారి హాజరును పర్యవేక్షణ చేయాలన్నారు. వసతి




గృహాల్లో కనీస మౌళిక వసతులు, పరిశుభ్రత నిర్వహణ చేయాలన్నారు. వసతి గృహ సంబంధ రిజిస్టర్లు నిర్వహించాలని, సంక్షేమ అధికారి, సిబ్బంది విద్యార్థులకు సంబంధించి కదలిక రిజిస్టర్ నిర్వహించాల న్నారు. విద్యార్థుల చదువుపై దృష్టి పెట్టాల న్నారు. మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. ఆరోగ్య రీత్యా జాగ్రత్తలు తీసుకోవాలని, మెడికల్ చెకప్‌లు చేయించాలని ఆయన తెలిపారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం చేపట్టి, వారి పిల్లల పురోగతిని వివరించాలన్నారు. పాఠ్యేతర కార్యకలాపాలు చేపట్టి, అన్ని విధాలా చురుకుగా తయారయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు వసతి గృహాల ఆకస్మిక తనిఖీలు చేపడతారని, లోపాలుంటూ చర్యలు తప్పవని అదనపు కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి కె.సత్యనారాయణ, జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి విజయలక్ష్మి, జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జ్యోతి, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎంఎ మహమూది, వివిధ సంక్షేమ శాఖల సహాయ సంక్షేమ అధికారులు, వసతి గృహాల సంక్షేమ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్లూరు, ఖమ్మం రూరల్




# ఆరు గ్యారెంటీల అమలుకు 22న చలో హైదరాబాద్

## గోడ పత్రికా ఆవిష్కరించిన ఖమ్మం జిల్లా నాయకులు రామయ్య

**కార్పొరేషన్, ఆగస్టు 20, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో వచ్చినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు తెలంగాణ ప్రజలకు ఆరు గ్యారెంటీల హామీలు అమలు చేసిందని సిపిఐ ఎల్‌మాస్ లైన్ ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.రామయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అధికారంలోకి వచ్చి నేడు ఎనిమిది నెలలు పూర్తయినప్పటికి ఇండ్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలం, నిరుపేదలకు ఇల్లు కట్టిస్తామని, పేదలకు ఇంటికి ఐదు లక్షల రూపాయల ఇస్తామని పలు హామీలు ఇచ్చి కూడా మాట నిలబెట్టుకోలేదని వారు అన్నారు. అదే విధంగా తెలంగాణ రాష్ట్రంలో రేషన్‌కార్డు లేక ప్రజలు అనేక అవస్థలు గురవుతున్నటువంటి పరిస్థితి ఉన్నప్పటికి కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్‌కార్డు మంజూరు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని ప్రజాపాలన కింద అప్లయి చేసిన అప్లికేషన్లు కూడా విచారణ చేయకపోవడం దుర్మార్గమైన చర్యని రైతు రుణమాఫీలు కూడా సంపూర్ణంగా జరగలేదని అదే విధంగా నిరుద్యోగ సమస్య పరిష్కరించలేదని, గృహజ్యోతి పథకం కూడా సంపూర్ణంగా అమలు కావడం లేదని, పేదలకు ఇల్లు స్థలాలు ఇవ్వాలని, జాబ్ క్యాలెండర్ ప్రకటించి తక్షణమే ఉద్యోగ నోటిఫికేషన్ వేయాలని డిమాండ్‌తో సిపిఐఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కమిటీ దశల వారి ఆందోళనలో భాగంగా ఆగస్టు 22న హైద్రాబాద్ ఇందిరాపార్క్ వద్ద జరుగు మహాధర్నాలో ప్రజలు, ప్రజాస్వామ్య వాదులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని జి.రామయ్య పిలుపునిచ్చారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను విస్మరిస్తే గత పాలకులకు పట్టిన గతే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పడుతుందని ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ మాస్‌లైన్ ఖమ్మం జిల్లా నాయకురాలు సిహెచ్ శిరోమణి, నాయకులు కె.శ్రీనివాస్, సిపిఐఎంఎల్ ఖమ్మం టౌన్ కార్యదర్శి జాలాది లెనిన్, బొమ్మకంటి రమేష్ లచ్చయ్య, నాగరాజు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో కవలలు దుర్మరణం

## మరణంలోనూ వీడని బంధం

## మరొకరి పరిస్థితి విషమం

**ఖమ్మం రూరల్, ఆగస్టు 20, ప్రభాతవార్త:** ఇద్దరు కలిసి ఒకేసారి జన్మించారు. ఒకేసారి మరణించిన ఘటన విస్మయానికి గురిచేసింది. దానవాయిగూడెంకు చెందిన మహేష్, నవీన్‌లు ఇద్దరు కవలలుగా జన్మించారు. కాగా ఇద్దరూ ఒకే సారి రోడ్డు ప్రమాదంలో మరణించటంతో ఆ గ్రామంలో మంగళవారం విషాదఛాయలు నెలకొన్నాయి. తండ్రి నరసింహారావు హమాలీ పనిచేస్తూ పిల్లల ఇద్దరిని చదివిస్తూ వారిని డిగ్రీ వరకు పూర్తి చేయించారు. ప్రభుత్వం ఉద్యోగం కోసం పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న సమయంలో మృత్యువు వారిని కబలించటంతో కుటుంబ సభ్యుల బాధ వర్ణానాతీతం. వివరాల్లోకెళితే ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లి గ్రామ సమీపంలో ఎదురుగా వస్తున్న బైకును ఎదురుగా వస్తున్న టాటా ఏసీని, ఆటో ఢీ కోట్టడంతో అక్కడికక్కడే ఇద్దరు యువకులు మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం ఖమ్మం రూరల్ మండలం దానవాయిగూడెంకి చెందిన అత్తునూరి మహేష్ (22), అత్తునూరి నవీన్ (22) ఇద్దరు అన్నదమ్ములు కలిసి తన స్నేహితుడుతో ఖమ్మంలో కలిసి టూవీలర్‌పై వెళ్తుండగా మద్దులపల్లి గ్రామంలో గల మూలమలుపు వద్ద ఎదురుగా వస్తున్న టాటా ఏసీ ఆటో ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మహేష్, నవీన్ మృతిచెందగా, మరొకరి పరిస్థితి విషమంగా ఉండటంతో జిల్లా ప్రధాన ఆసుపత్రికి పోస్టు మార్టం నిమిత్తం డెడ్ బాడిలను తరలించి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# పాఠశాలలను పరిశీలించిన డీఈవో

## నూరుశాతం విద్యార్థులు హాజరయ్యేలా చూడాలి డిఈవో

**కారేపల్లి, ఆగస్టు 21, ప్రభాతవార్త:** సింగరేణి మండలాన్ని ఆకస్మికంగా జిల్లా విద్యాశాఖాధికారి మంగళవారం పలు పాఠశాలను సందర్శించారు. మండల పరిధిలోని పిఎస్ బొక్కలు తండా, జెడ్పిహెచ్ఎస్ గేటు కారేపల్లి, పిఎస్ కారేపల్లి, పిఎస్ సింగరేణి, పాటశాలలను సందర్శించిన తరువాత జెడ్పిహెచ్ఎస్ కారేపల్లి పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డిఈవో మాట్లాడుతూ 50శాతం కంటే తక్కువ హాజరు ఉన్న పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యా యులు పాఠశాలలకు రాణి తల్లిదండ్రులు ఇంటికి వెళ్లి 100శాతం హాజరు నమోదు అయ్యే విధంగా అన్నారు. అదే విధంగా హైస్కూల్లో బుధవారం నుండి ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పాఠశాలలో కిచెన్ గార్డెన్స్ ఏర్పాటు చేసి మడులను క్లాసులవారిగా ఒక్కొక్క తరగతి ఒక్కొక్క మడి బాధ్యత విద్యార్థులకు



అప్పజెప్పాలి.3.30 నుండి డ్రిల్లింగన పిరియడ్ను ఉండాలన్నారు. ఈ డ్రిల్లింగ్‌లో పది నిమిషాలు ఎక్కాలు పది నిమిషాలు ఇంగ్లీష్ పదాలు 10 నిమిషాలు పద్యాలు బహిరంగంగా పెద్దగా డ్రిల్లింగ్ చేయించాల్సిం దనన్నారు. పైన తెలిపినటువంటి సూచనలు జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రధానోపాద్యా యులకు తెలియపరిచారు. డిఈఓ గారి మండల పర్యటన సందర్భంగా సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్లానింగ్ కోఆర్డినేటర్ సిహెచ్ రామకృష్ణ, మండల విద్యాశాఖ అధికారి డి జై రాజు, నోడల్ ఆఫీసర్ కర్నాటి శ్రీనివాసరావు, సిఆర్పిలు ప్రధానోపాద్యాయులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ బోల్తా పడి నవదంపతులు మృతి

**ములకలపల్లి, ఆగస్టు 20, ప్రభాతవార్త:** ట్రాక్టర్ బోల్తా పడి నవదంపతులు మృతిచెందిన సంఘటన అశ్వాపురం మండలం తుమ్మలచెరువు గ్రామంలో చోటు చేసుకుంది. ములకలపల్లి మండలంలోని వీకె రామవరానికి చెందిన పత్రి నాగమణికి అశ్వాపురం మండలం తుమ్మలచెరువు గ్రామానికి చెందిన తాటి ప్రసాద్‌కు వివాహం నిశ్చయం కాగా ఈనెలలో వివాహం జరగాల్సి ఉంది. కాగా ఈ క్రమంలో ప్రసాద్ అత్తగారి



ఇల్లు అయిన వికె రామవరానికి తన స్వంత ట్రాక్టర్‌తో వచ్చి ఇక్కడ వ్యవసాయ పనులు రెండు రోజులుగా చేశాడు. తిరిగి స్వగ్రామం వెళ్తున్న క్రమంలో ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడటంతో కాబోయే వధూవరులైన ప్రసాద్, నాగమణి అక్కడికక్కడే మృతి చెందారు. దీంతో వికె రామవరంలో విషాదం అలముకుంది.

# న్యాయవాదుల నిరసన

**ఖమ్మం లీగల్, ఆగస్టు 20, ప్రభాతవార్త:**



కోల్‌కత్తా పట్టణంలో మహిళా డాక్టర్‌పై జరిగిన లైంగికదాడి హేయమైన దుశ్చర్యలను ఖండిస్తూ ఖమ్మం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి న్యాయవాదులు కొవ్వొ త్తుల ర్యాలీగా కోర్టు నుండి జెడ్పి సెంటర్ అంబేద్కర్ విగ్రహం వరకు న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నేరెళ్ల శ్రీనివాసరావు, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చింతనిప్పు వెంకట్, కార్యవర్గం బార్ కౌన్సిల్ సభ్యులు కొల్లి సత్యనారాయణ, షేక్ లతీఫ్, ఒరుగంటి శేషగిరిరావు, సీనియర్ జూనియర్, మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.




## మంత్రి పొంగులేటిని కలిసిన పూకంటి ప్రభాకర్‌రావు

మణుగూరు, (ప్రభాతవార్త), ఆగస్టు 20 :



రాష్ట్ర రెవెన్యూశాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని మంగళవారం ములకలపల్లి మండలం మాదారంలో మణుగూరు ఏరియా ఐఎన్‌టీయూసీ, కాంగ్రెస్‌పార్టీ నాయకులు పూకంటి ప్రభాకర్‌రావు కలిశారు. ఈ కార్యక్రమంలో డి.వీరభద్రయ్య, సీహెచ్ అశోక్, రవీందర్, శంకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ నిరసన ఆందోళన

మణుగూరు, (ప్రభాతవార్త), ఆగస్టు 20 :



కోల్‌కతాలో వైద్యవిద్యార్థిపై జరిగిన లైంగికదాడికి నిరసనగా మంగళవారం మణుగూరు పట్టణంలో సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మికుమారి, మండల, పట్టణ సీపీఐ కార్యదర్శులు జంగం మోహన్‌రావు, దుర్గ్యాల సుధాకర్, ఎస్కె.సర్వర్, జీవీ, సీతారాములు, తోట రమేష్, వీరయ్య, సమ్మక్క, ప్రమీల, లక్ష్మి, సుజాత, బేబీరాణి, ప్రసాదు, రాములు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వాటర్‌ట్యాంకు నిర్మాణానికి ఎమ్మెల్యే పాయం భూమిపూజ

మణుగూరు, (ప్రభాతవార్త), ఆగస్టు 20 :



మణుగూరు మున్సిపాలిటీలోని భగత్‌సింగ్ నగర్ నందు రూ.2.28కోట్ల వ్యయంతో నిర్మించే వాటర్‌ట్యాంకు నిర్మాణానికి పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మంగళవారం భూమిపూజ నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ ఉమామహేశ్వరరావు, ఈఈ రంజిత్, డీఈ శ్రీనివాసరావు, ఏఈ సత్య, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, శివసైదులు తదితరులు పాల్గొన్నారు.

## హెల్త్‌క్యాంపులు

మణుగూరు, (ప్రభాతవార్త), ఆగస్టు 20 :



మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మంగళవారం 8గ్రామాల్లో హెల్త్‌క్యాంపులు నిర్వహించారు. మండలంలోని రాజీవ్‌గాంధీనగర్, చినరావిగూడెం, మణుగూరు, కుంకుడుచెట్ల గుంపు తదితర గ్రామాల్లో ఏర్పాటుచేసిన హెల్త్‌క్యాంపుల్లో ప్రజలకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. అనంతరం పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. వైద్యసిబ్బంది రాంప్రసాద్, వెంకటలక్ష్మి, జయమ్మ, వినయ్, ఆశాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 22న మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించాలి

- పినపాక నియోజకవర్గ పవర్‌స్టార్ పవన్‌కళ్యాణ్ అభిమానులు

మణుగూరు, (ప్రభాతవార్త), ఆగస్టు 20 :



ఈ నెల 22న మణుగూరు మండల కేంద్రంలో పద్మశ్రీ మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించాలని పినపాక నియోజకవర్గ పవర్‌స్టార్ పవన్‌కళ్యాణ్ అభిమానులు ప్రదీప్‌కుమార్, సురేంద్రపటేల్, అనిల్‌కుమార్‌లు కోరారు. మంగళవారం స్థానిక పవన్‌కళ్యాణ్ అభిమానుల సంఘం కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ నెల 22న చిరంజీవి జన్మదిన వేడుకల సందర్భంగా మండల కేంద్రంలో మొక్కలు నాటడం జరుగుతుందని, వృద్ధులకు, అనాథపిల్లలకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రత్యేకంగా రక్తదాన శిబిరం ఏర్పాటుచేయనున్నట్లు, అభిమానుల అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో బాల, వెంకట్, లికితేకుమార్, శ్రీకాంత్, యుగందర్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టరు బోల్తాపడిన ప్రమాదంలో కాబోయే వధూవరులు మృతి

అశ్వాపురం,ఆగస్టు20,(ప్రభాతవార్త) :



ట్రాక్టరు బోల్తాపడిన ప్రమాదంలో కాబోయే వధూవరులు మృతిచెందిన సంఘటన సోమవారం రాత్రి పాల్వంచ మండలంలోని వికె రామవరం గ్రామంలో జరిగింది. కుటుంబసభ్యులు బంధువులు తెలిపిన వివరాలప్రకారం అశ్వాపురం మండలంలోని తుమ్మలచెరువు పంచాయితీకి చెందిన తాటి ప్రసాద్‌కు(24)పాల్వంచ మండలం వికె రామవరం గ్రామానికిచెందిన యువతితో ఇరువురి పెద్దల సమక్షంలో వివాహం నిశ్చయమైంది.త్వరలో వివాహ ముహుర్తాలు పెట్టుకుందామనుకున్న తరుణంలో ట్రాక్టరు రూపంలో కాబోయే వధూవరులను మృత్యువు వెంటాడింది.వికె రామవరంలో వ్యవసాయపనులు ముగించుకొని తుమ్మలచెరువుకు తిరుగుప్రయాణంలో ట్రాక్టరు బోల్తాపడటంతో ఇరువురు ట్రాక్టరు కిందపడి మృతిచెందారన్నారు.కాబోయే వధూవరులు అకాలమరణం చెందడంతో ఇరువురి గ్రామాలలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## ఘనంగా రాజీవ్‌గాంధీ 80వ జయంతి

అశ్వాపురం,ఆగస్టు20,(ప్రభాతవార్త).



భారత మాజీప్రధాని దివంగత రాజీవ్‌గాంధీ 80వ జయంతిని మంగళవారం మొండికుంటలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎంపీటీసీ కమటం నరేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు .ముందుగా మొండికుంటలోని రాజీవ్‌గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కొండాబత్తుల ఉపేందర్ రావిడి శంభారెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ కమటం నరేష్ మాట్లాడుతూ అతిచిన్న వయసులో ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన రాజీవ్‌గాంధీ దేశాభివృద్ధికి ఎనలేని సేవలు చేశారని,బ్యాంకింగ్,శాస్త్ర సాంకేతిక,ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ రంగాలలో విప్లవాత్మక మార్పులు సాధించారని,తల్లి ఇందిరాగాంధీ బాటలో నడుస్తూ, ప్రాణాన్నిసైతం లెక్కచేయకుండా ప్రజల కోసం పోరాడిన గొప్ప మానవతవాది ఎల్‌టిటిఈ ఉగ్రవాదుల మానవబాంబుకు బలయ్యారని అన్నారు.రాజీవ్‌గాంధీని ప్రేరణగా తీసుకొని యువత ముందుకు సాగాలని కోరారు.ఈ కార్యక్రమంలో నెల్లిపాక ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘం అధ్యక్షులు తుక్కాని మధుసూదన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కందిమళ్ళ రాంరెడ్డి బుర్రి సాయిలు పగిడిపల్లి కొమరయ్య దేరంగుల వెంకులు తోట నాగయ్య కందాల కృష్ణమూర్తి ముస్కు వీరారెడ్డి పాదూరు సంజీవరెడ్డి ఆవుల రవి పాల్గొన్నారు.

## మస్టర్ల కోత విధానం రద్దుచేయాలి

- సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) కార్యదర్శి ఆదెర్ల సురేందర్

మణుగూరు, (ప్రభాతవార్త), ఆగస్టు 20 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు మస్టర్ల కోత విధానం రద్దుచేయాలని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) కార్యదర్శి ఆదెర్ల సురేందర్ అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు ఏరియా సివిల్ డిపార్ట్‌మెంటు కార్మికులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సింగరేణి సంస్థలో వివిధ డిపార్టుమెంట్లలో కాంట్రాక్టు కార్మికులుగా పనిచేస్తున్నవారు అనారోగ్యంతో ఒకటిరెండురోజులు విధులకు హాజరుకాకపోతే ఇతర కార్మికుల నుంచి వేతనం సదరు కాంట్రాక్టర్ వసూలు చేస్తున్నారని అన్నారు. ఇలాంటి చర్యలను కాంట్రాక్టర్లు మానుకోవాలని, పనిచేసే కార్మికుల వద్ద నుంచి మస్టర్ల కోత విధానం రద్దు చేయాలని వసూళ్లను నిలిపివేయాలని అన్నారు. ఈ విషయంపై ఏరియా అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టి కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## పీవోడబ్ల్యూ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

మణుగూరు, (ప్రభాతవార్త), ఆగస్టు 20 :




కోల్‌కతా అత్యాచార ఘటనకు నిరసనగా మణుగూరు పట్టణంలో పీవోడబ్ల్యూ, పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం డివిజన్ కార్యదర్శి సున్నం భూలక్ష్మి, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు దుర్గం ప్రణయ్, ఆర్.లక్ష్మి, నర్సమ్మ, పుష్ప, రంజిత్, శాంతకుమారి, నాసర్‌పాష, నాగేశ్వరరావు, మంగీలాల్, రవి, కొండన్న తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

డిఎంహెచ్‌ఓ సుబ్బారావు

చింతకాని (ప్రభాతవార్త) :



సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారి సుబ్బారావు తెలిపారు. మంగళవారం మండల పరిధిలో పలు గ్రామాలలో ఆయన ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంఅండ్‌హెచ్‌ఓ మాట్లాడుతూ.. ప్రజలు వ్యక్తి గత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. డ్రైడే ఫ్రైడేను క్రమం తప్పకుండా విధిగా నిర్వర్తించాలని గ్రామ వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఖాళీ ప్రదేశాల్లో నీరు నిల్వలేకుండా చూడాలని తద్వారా దోమల వ్యాప్తిని నివారించవచ్చని తెలిపారు. పర్యటనలో భాగంగా జర్వంతో బాధ పడుతున్న పలువురు బాధితుల వద్దకు వెళ్ళి వారి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకుని పలు సలహాలు సూచనలు చేశారు. మండల వైద్యధి కారులు, ఆశా కార్యకర్తలు, గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అభిషేక్ సింఘ్వీని రాజ్యసభకు ఎంపిక చేయడం సంతోషకరం: ఎమ్మెల్యే కోరం



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రం నుంచి రాజ్యసభకు అభిషేక్ సింఘ్వీని కాంగ్రెస్ అధిష్టానం ఎంపిక చేయడం హర్షణీయమని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. అసెంబ్లీలో అభిషేక్ సింఘ్వీ నామినేషన్ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనముల రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ దీప్‌దాస్ గుప్తా, ఇతర ఎమ్మెల్యేలతో కలసి కోరం కనకయ్య పాల్గొన్నారు. రాష్ట్ర పునర్విభజన చట్టాలలో రాజ్యాంగ, నాయపరమైన సమస్యల పరిష్కారానికి చట్టసభల్లో, కోర్టుల్లో గట్టింగా వాధించేందుకు రాష్ట్రం నుంచి రాజ్యసభకు అభిషేక్ సింఘ్వీని ఎంపిక చేయడం ఎంతో సంతోషకరమని అన్నారు. రాష్ట్రం నుంచి రాజ్యసభకు అభిషేక్ సింఘ్వీ ఎంపికైతే అనేక సమస్యలకు పరిష్కారాలు లభిస్తాయన్నారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఐజెయు కృషి

### టియుడబ్ల్యుజె జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్



గూడూరు, ఆగస్టు 20, ప్రభాతవార్త జిల్లాలోని జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కొరకు టియుడబ్ల్యుజె(ఐజెయు) కృషి చేస్తున్నదని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు చిత్తనూరి శ్రీనివాస్ అన్నారు. గూడూరు, కొత్తగూడ మండలాల్లో మంగళవారం జిల్లా కార్యదర్శి గాడిపెల్లి శ్రీహరి, స్టేట్‌కౌన్సిల్ సభ్యుడు గంధసిరి రవిలతో కలిసి పర్యటించారు. తొలుత గూడూరు మండల టియుడబ్ల్యుజె మండల కార్యవర్గ సమావేశంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ జర్నలిస్టులు ఐకమత్యంగా ఉంటూ సమస్యల పరిష్కారం కొరకు నిర్వహించే కార్యక్రమాలకు కలసిరావాలన్నారు. ప్రధానంగా ఎజెన్సీ ప్రాంతంలోని జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల్లో ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారం కావాల్సి ఉందని, త్వరలో అన్ని ఎజెన్సీ మండలాల కమిటీల సంయుక్త ఆధ్వర్యంలో మంత్రి సీతక్కను, జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రాలు అందజేసే కార్యక్రమానికి రూపకల్పన చేయనున్నట్లు తెలిపారు. గూడూరు మండల కమిటీ ఏర్పాటైన అతి స్వల్ప వ్యవధిలోనే ప్రథమ మహాసభ నిర్వహించేందుకు కార్యాచరణకు పూనుకోవడం అభినందనీయమన్నారు. రాష్ట్ర కమిటీ ప్రతినిధులు కూడా ఇందులో భాగస్వాములను చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలోని ఇంకా కొన్ని మండలాల్లో టియుడబ్ల్యుజె కమిటీలు వేయాల్సి ఉందని, త్వరలో అవి కూడా పూర్తి చేస్తామన్నారు. మండల కమిటీ సభ్యులందరూ ఎవరికి వారు తమ భాధ్యతగా ప్రథమ సభను విజయవంతం చేసే దిశగా కృషి చేయాలన్నారు. ఇదిలా ఉండగా కొత్తగూడ కమిటీ ఉపాధ్యక్షుడు గోగు విజయ్‌కుమార్ తండ్రి ఇటీవల మృతి చెందగా అక్కడి కమిటీ అధ్యక్షుడు సల్మాన్‌తో పాటు కమిటీ సభ్యులతో కలిసి విజయ్‌కుమార్ సోదరులను పరామర్శించి బియ్యం, ఆర్థికసాయమందించినట్లు శ్రీనివాస్ తెలిపారు. మార్గమధ్యంలోని గుంజేడు ముసలమ్మతల్లి ఆలయానికి వెళ్లి అమ్మవారిని దర్శించుకొని మొక్కుకకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మండలశాఖ అధ్యక్షుడు గుర్రపు యాకాంబ్రం, జిల్లా ఉపాధ్యక్షులు ముక్తవరం సత్యనారాయణ, కోరె పాపయ్య, కమిటీ ప్రతినిధులు కన్న వెంకటేశ్వర్లు, బోడ రాజు, దేసు నరేష్, కుందూరు కరుణాకర్‌రెడ్డి, భీమగాని యాదగిరి, భూక్య నర్సింహ, గంధసిరి రవీందర్, పానుగంటి అజయ్‌కుమార్, బూర్గు నవనీత్‌కుమార్, సదువాల వీరస్వామి, పొన్నం రాకేష్, పాల్గొన్నారు.

## అవుట్‌సోర్సింగ్ కార్మికుని ఆత్మహత్యకు ప్రభుత్వానిదే బాధ్యత




ఇల్లెందు, ప్రభాతవార్త: మూడు నెలలుగా వేతనాలను చెల్లించకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఆత్మహత్య చేసుకున్న షేక్.వసీం మరణానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని సమాజంలోని ప్రతి ఒక్కరూ ఖండించాలని సిఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నభి అన్నారు. మంగళవారం ప్రభుత్వ వైద్యశాల ఎదుట సూర్యపేటలో ఔట్‌సోర్సింగ్ కార్మికుడిగా విధులు నిర్వహిస్తూ వేతనాలను రాకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదర్కొని ఆత్మహత్యకు పాల్పడిన వసీంకు మద్దతుగా నిరసన వ్యక్తం చేశారు. వసీం భార్యసైతం ఔట్ సోర్సింగ్ విధానంలో విదులు నిర్వహిస్తుందని తనకు సైతం వతనాలు అందక పోవడంతో కుటుంబం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొందని ముగ్గురు ఆడపిల్లలతో కుటుంబాన్ని పోషించడం వల్లే ఇబ్బందులకు తాళలేక వసీం ఆత్మహత్య చేసుకున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఆత్మహత్యకు పాల్పడిని కుటుంబాన్ని ఆదుకోవాలని వెంటనే వేతనాలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాళ్లూరి కృష్ణ, శ్రీదేవి, ఉమాదేవి, సునిత, రేణుకా, రత్నకుమారి, కరుణ, లత పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:



సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రజా ప్రభుత్వంగా చెప్పుకుంటున్న కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 8 నెలలు గడిచినప్పటికీ సమస్యలను పరిష్కరించలేదని సిఐటీయూ రాష్ట్ర కార్యదర్శి బి.మధు అన్నారు. మంగళవారం స్థానిక ఏలూరి భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్మికులు శ్రమదోపిడికి గురువుతున్నారని చాలీ చాలని వేతనాలతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. వెంటనే ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సంస్థ లాభాలలో కీలక భూమిక పోషిస్తున్న కాంట్రాక్టు కార్మికులకు సైతం బోనస్‌ను ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలను త్వరతిగతిన పరిష్కరించాలని లేని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో సిఐటీయూ నాయకులు నభి, తాళ్లూరి కృష్ణ, ప్రేమ్‌సింగ్, శంకర్, రాజు, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు రుణమాపీ రైతుల పాలిట శాపంగా మారింది

గుండాల, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పేర్కొంటున్న రైతు రుణమాఫీ రైతుల పాలిట శాపంగా మారిందని ప్రగతిశీల రైతు సంఘం ఏఐపీకేఎస్ గుండాల మండల అధ్యక్షుడు పూనెం లక్ష్మయ్య అన్నారు. మూడు దఫాలుగా రుణమాపీ చేశామని లీస్టులో ప్రకటించినప్పటికీ తిరిగి మీ సేవా ద్వారా లీస్టులను సేకరించుకుని బ్యాంకర్లకు ఇస్తేనే రుణాలు మంజూరు అవుతాయని బ్యాంకుల చుట్టూ తిప్పుకోవడం సిగ్గుచేటని ఆరోపించారు. గుండాల మండలంలోని అనేక మంది రైతులు కో-ఆపరేటివ్ బ్యాంకు చుట్టూ అన్ని ఆధారాలతో తిరుగుతున్నప్పటికీ ఈసీ తీసుకొస్తేనే బ్యాంకు రుణాలు ఇస్తామని పేర్కొంటున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు మంజూరే చేసే రుణాలకు సంబందించి ఈసీతో సంబందం లేకుండా రుణాలను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



ఇల్లెందు ్, ప్రభాతవార్త: ఇల్లెందులో స్వర్గీయ రాజీవ్‌గాంధీ 80వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం పార్టీ పట్టణ అధ్యక్షుడు డానియోల్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పాల్గొన్నారు. ముందుగా రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేయడంతో పాటుగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి అనంతరం కేక్‌కు కట్‌చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ స్వర్గీయ రాజీవ్‌గాంధీ పాలనలో దేశంలో అనేక సంక్షేమ పథకానలు తీసుకొచ్చారని గుర్తు చేశారు. మహిళలకు 33శాతం రిజ్వర్వేషన్‌తో పాటుగా 18 సంవత్సరాలకు యువతకు ఓటు హక్కు కల్పించిన గొప్ప నేత అని అన్నారు. ఆధినిక భారత రూపకర్త, ఐటి విప్లవ పితామహుడు మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ అని ఆయన సేవలను కొనియాడారు. రాజీవ్‌గాంధీ ముందు చూపువల్లే నేడా భారత దేశం అన్నిరంగాల్లో ముందుకు వెళ్తుందని ఆర్థిక, సాంకేతిక రంగాలలో ముందుండడంలో ఆయన చొరవేనని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకేటశ్వర్‌రావు, జాఫర్, సుదర్మన్‌కోరి, పులిగండ్ల మాధవరావు, కొక్కు నాగేశ్వర్‌రావు, కమల్‌కోరి, సాంబమూర్తి, సూర్యం, శ్రీనివాస్, ఐజాక్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## మెడికోపై అత్యాచారం, హత్యపై కొవ్వొత్తులతో నిరసన



ఇల్లెందు, ప్రభాతవార్త: దేశంలో కేంద్ర ప్రభుత్వం పేర్కొంటున్నట్లు హర్‌ఘర్ తిరంగా కాదని బేటి బచావో, బేటి ఆధర్ కరో నినాదంతో ముందుకు వెళ్లేలా ప్రభుత్వం ముందుకు సాగాలని ఇఫ్టూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి షేక్ యాకూభ్ షావలి అన్నారు. కలకత్తాలో మెడికోపై అత్యాచారం, హత్య చేసిన నిందితులను వెంటనే శిక్షించాలని మంగళవారం తెల్లవారు జామున మున్సిపల్ కార్మికులతో కలసి కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళలకు రక్షణ లేకుండా పోతుందని కేంద్ర, ప్రభుత్వాలు మహిళల రక్షణకు కొత్త చట్టాలను తీసుకొచ్చినప్పటికీ వాటిని అమలు చేయడంతో చిత్తశుద్ధి చూపిండం లేదని అఘాయిత్యాలకు పాల్పడే వారిని బహిరంగంగా ఉరితీసిన్నప్పుడు ఇలాంటి ఘటనలు పునరావృతం కావని అన్నారు. సమాజం తలదించుకునేలా మహిళా జూనియర్ డాక్టర్‌ను అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను శిక్షించడంలో పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని రోజుకో రకంగా విచారణ చేపడుతూ కేసున నీరుగార్చే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో దాసరి సంధ్య, వరలక్ష్మి, అరుణ, రమణ, దుర్గ, రమ, పుష్ప, నాగమణి, స్వప్న, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# నివేదికలు చదవొద్దు.. ప్రగతిపై దృష్టి సారించండి

-శాఖ ఏదైనా ప్రజలను ఇబ్బంది పెడితే ఉపేక్షించేది లేదు-పోడు భూములపై అనవసర రాద్ధాంతం చేయొద్దు
-రూ.2లక్షల రుణమాఫీ అందరికి అందిస్తాం-విద్య, వైద్యంపైనే ప్రధాన దృష్టి-రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి





*అశ్వారావుపేట టౌన్, ప్రభాతవార్త:*
అధికారులతో సమీక్ష సమావేశం అంటే పేజీల కొద్ది నివేదికలు చదవడం కాదని ప్రభుత్వం నిర్దేశించిన అభివృద్ధి పథకాలు, సంక్షేమ ఫలాలు ప్రజలకు అందజేయడంలో అధికారులు ఎంత చిత్తశుద్ధి చూపుతున్నారనేదే లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. అశ్వారావుపేట నియోజకవర్గంలో నారాయణపురం, వినాయకపురంతో పాటు పలు గ్రామాలను మంగళవారం ఆయన సందర్శించి అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. నియోజకవర్గ వ్యాప్తంగా పర్యటన అనంతరం అశ్వారావుపేట మండల కేంద్రంలో శ్రీశ్రీ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి అధికారులతో జరిగిన సమీక్ష సమావేశంలో మంత్రి మాట్లాడారు. అశ్వారావుపేట నియోజకవర్గ అభివృద్ధిపై శాఖల వారీగా స్థానిక అధికారులు వారితో జిల్లా స్థాయి అధికారులను సమన్వయ పరచుకుంటూ పలు శాఖలలోని ప్రస్తుత అభివృద్ధి కర అంశాల లక్ష్యం, ప్రస్తుత పరిస్థితి, అలసత్వానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆర్థికంగా రాష్ట్రం ఇబ్బంది పడుతున్నా ఆ పరిస్థితిని అధికమించి పరిపాలన వ్యవస్థను క్రమ బద్ధీకరిస్తూ ఎన్నికలలో ఇచ్చిన హామీని నిలబెట్టుకునే విధంగా పేదోడి పార్టీగా నిలవడమే కాంగ్రెస్ లక్ష్యమని ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని నిర్వహిస్తున్న కార్యక్రమాల అమలును క్షుణ్ణంగా పరిశీలిస్తూ కాకి లెక్కల కాగితాలతో కాకుండా వాస్తవికతకు దగ్గరగా ఉండే విధంగా అధికారులు సమన్వయంగా పనిచేయాలని అన్నారు. శాఖ ఏదైనప్పటికి ప్రజలను ఇబ్బంది పెట్టడం సమంజసం కాదని పలు కారణాలతో అనేక సమస్యల సాధనకై వారిని ఇబ్బంది పెట్టినట్లు నా దృష్టికి వస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. తెలంగాణ ప్రభుత్వం ముందుగా విద్య, వైద్యశాఖలపై దృష్టి సారిస్తుందని ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వైద్యశాఖ అప్రమత్తంగా ఉండాలని ఆసుపత్రుల్లో పనిచేసే వైద్యులు స్థానికంగా ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని ఆవిధంగా తక్షణమే ఆదేశాలు జారీ చేయాలంటూ జిల్లా కలెక్టర్ జితేష్‌వి పాటిల్, జిల్లా వైద్యాధికారి భాస్కర్‌నాయక్‌లకు సూచించారు. మండలాల వారీగా వైద్యశాఖలో పనిచేసే వారి వివరాలను క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం, ఆసుపత్రుల్లో సరైన సౌకర్యాలు ఉండేటట్లు చూసుకోవాలని వైద్యులను ఆదేశించారు. అనంతరం అమ్మ ఆదర్శ పాఠశాల గురించి మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాల పనితీరు అసంతృప్తికరంగా ఉందని విద్యాశాఖ దానికి అనుసంధానంగా పనిచేస్తున్న శాఖలు సమన్వయంతో ముందుకు సాగాలని అన్నారు. అదే విధంగా ఇటీవల కురిసిన వర్షాలకు వైద్య పరంగా ఇబ్బంది ఉన్న ప్రాంతాలను గుర్తించడంతో పాటు విద్యుత్ సౌకర్యం లేని ఆవాస ప్రాంతాలపై తక్షణమే దృష్టి సారించాలని అదే విధంగా గృహజ్యోతి పథకంలో అర్హులైన లబ్ధిదారులు ఇబ్బంది పడకుండా ఉన్న సాంకేతిక సమస్యను అధికమించేందుకు దరఖాస్తు ప్రక్రియ నిరంతరం కొనసాగాలని విద్యుత్‌శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇటీవల కురిసన అకావ వర్షాలకు పూర్తి స్థాయిలో దెబ్బతిన్న పెదవాగు ప్రాజెక్టు మరమ్మత్తులు ఆయకట్టు పరిధిలో నష్టపోయిన రైతుల వివరాలపై సమగ్ర నివేదిక తక్షణమే తయారు చేయాలని నీటి పారుదల శాఖ అధికారులకు సూచించారు. వీటితో పాటు అశ్వారావుపేట, పాల్వంచ, కొత్తగూడెం మండలాల్లో పెద్ద మొత్తంలో ఉన్న సర్వేనెంబర్‌ల భూములపై ఉన్న సమస్యలను రెవెన్యూ శాఖ తక్షణమే దృష్టి సారించాలని అన్నారు.

**పోడు భూములపై రాద్ధాంతం వద్దు:**


భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా పలు మండలాల్లో ఏళ్ళ తరబడి పోడు భూముల సమస్య కొనసాగుతుందని అది కొంత కఠినమైన సమస్యే అయినప్పటికి ఫారెస్ట్ శాఖలోని కొంతమంది అధికారుల అత్యుత్సాహంతో గిరిజనులను రెచ్చగొట్టే సంఘటనలు అక్కడక్కడ చోటు చేసుకుంటున్నాయని అన్నారు. గిరిజనులు సాగు చేసుకుంటున్న భూమిని తమదని చెప్పుకుంటున్న గిరిజనులకు ఫారెస్ట్ భూమి ఒక్క సెంటు కూడా అవసరం లేదని ఫారెస్ట్ వారి అధికారికి నివేదికల ప్రకారం ఎంత భూమి వారిదో అంతభూమిపై వారికి హక్కు ఉంటుందని ఈ విషయంపై ఫారెస్ట్ అధికారులు అత్యుత్సాహం వీడనాడాలని అన్నారు.

రుణమాఫీపై అపోహలు వద్దు

ఎని ్నకల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారం ఆర్థిక భారాన్ని అధికమించి మరీ ఇచ్చిన హామీలను నెరవేస్తున్నామని ప్రజల అభిమతాన్ని గౌరవిస్తూ అన్ని సంక్షేమ పథకాలను కొనసాగిస్తున్నామని ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో 5 గ్యారెంటీలను నెరవేర్చామని మరొక్కమారు గుర్తు చేశారు. రూ.19వేల కోట్ల రైతుల రుణమాఫీలను కాంగ్రెస్ ప్రభుత్వం సాకారం చేసి చూపిందని ఇంకా రుణమాఫీ కాని రైతులు అధైర్యపడవద్దని అపోహలు ప్రభుత్వంలోని పార్టీల ప్రచారాలను నమ్మవద్దని ఆరు నూరైనా అందరికి రైతురుణమాఫ చేస్తామని రైతులకు భరోసా ఇచ్చారు. రాబోయే రోజుల్లో అశ్వారావుపేట నియోజకవర్గాన్ని అభివృద్ధికి ఆదర్శంగా తీర్చిదిద్దే క్రమంలో అధికారులు కార్యాచరణ రూపొందించాలని దానికి అనుగుణంగా చత్తశుద్ధితో పనిచేయాలని అధికారులను కోరారు. ఈ సమావేశంలో ఎంపి రామ సహాయం రఘు రామరెడ్డి, కలెక్టర్ జితేష్‌వి పాటిల్, రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, ఎస్పీ రోహిత్‌రాజు, ఎమ్మెల్యే జారె ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కోదండరాంకు ఉపాధ్యాయుల సమస్యలను విన్నవించిన వీరు నాయక్

*కామేపల్లి, ఆగస్టు 20 ప్రభాతవార్త:*
ఉపాధ్యాయుల న్యాయమైన సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్సీ కోదండరాం ను టిఎస్ టిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బానోత్‌వీరునాయక్, జాక్టో సంఘ నాయకులు కోరారు. మంగళవారం రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో కోదండరాంను కలిసి ఈ మేరకు విన్నవించారు. ప్రధానోపాధ్యాయుల పోస్టులను అప్‌డేట్ చేసి వారికి పదోన్నతులు కల్పించాలని, ఏజెన్సీ చట్టాలను అమలు చేయాలని, 317 జీవో తో అన్యాయం జరిగిన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని కోరారు. సర్వశిక్షాఅభియాన్‌లో పనిచేస్తున్న ఉద్యోగులను రెగ్యూలర్ చేయాలని, ఉద్యోగ, ఉపాధ్యాయులకు కరువు భత్యం, పిఆర్‌సి కల్పించాలని అన్నారు. బదిలీ అయిన ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని, ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉపాధ్యాయులకు 6నెలలుగా జీతాలు



రాక అవస్థలు పడుతున్నారని అన్నారు. వారికి ప్రతి నెల 1వ, తేదీనే జీతాలుచెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు లింగ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి పాపాలాల్, జిల్లా నాయకులు సీతారం, హనుమ తదితరులు పాల్గొన్నారు. కాగాతొలుత ఎమ్మెల్సీ గా నియమితులైన కోదండరాంకు వారు శాలువా కప్పి పూలమాలలతో సత్కరించారు. పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.




## అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి

### నేడు ఉచిత హోమియో మందుల పంపిణీ

*అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 20 ప్రభాతవార్త:*
మండల కేంద్రం అశ్వారావుపేటలో గల ప్రభుత్వ హోమియో వైద్యశాలలో నేడు అనగా బుధవారం ఉచితంగా హోమియో మందుల పంపినీ కార్యక్రమం జరుగుతుందని స్థానిక ప్రభుత్వ హోమియో వైద్యులు ఓ ప్రకటనలో తెలిపారు. స్థానిక పాత గవర్నమెంట్ హాస్పిటల్ ప్రాంగణంలో గల ప్రభుత్వ హోమియో వైద్యశాల నందు 50 సంవత్సరాలు పైబడిన వారికి అన్ని రకముల వ్యాధులకు ఉదయం 9గంటల నుండి మద్యాహ్నాం 2 గంటల వరకూ శిబిరం నిర్వహించి ఉచితంగా హోమియో మందులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కావున అశ్వారావుపేట పరిసర ప్రాంత ్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

### సున్నంబట్టి ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన మంత్రి



*అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 20 ప్రభాతవార్త:*
మండల పరిధిలోని సున్నంబట్టి ఆశ్రమ పాఠశాలను తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల ఆవరణ, వంటశాల, తరగతి గదులను పరిశీలించారు. ఆహార నిల్వలను



పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో సరదాగా ముచ్చటించి వారికి అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. విద్యార్థులు కష్ట పడి చదివి కలెక్టర్, ఎస్పీలు కావాలని అన్నారు. అనంతరం మండలంలో నూతనంగా నిర్మించిన వినాయకపురం, నారాయణపురం పంచాయతీ భవనాలను పొంగులేటి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపి రామ సహాయం రఘురామరెడ్డి, కలెక్టర్ జితేష్‌వి పాటిల్, ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, మువ్వా విజయ్‌బాబు, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

### నేల రాలిన మక్క పంట పరిశీలన

*కొత్తగూడ ఆగస్టు 20 ప్రభాతవార్త*
మండంలోని రేణ్యతండాలో ఆదివారం రాత్రి గాలివాన బభత్సానికి మొక్కజొన్న పూర్తిగా దెబ్బతినడంతో సాధిరెడ్డిపల్లి క్లస్టర్ వ్యవసాయ విస్తీరణ అధికారి ఎ అరవింద్ పరిశీలించడం జరిగిందని అన్నారు. పంట నష్టపోయిన రైతుల వ్యవసాయ క్షేత్రాలను సందిర్శించి వివరాలను నమోదు చేయడం జరిగిందని అన్నారు.

### నేటి బంద్‌కు సహకరించాలి

*గూడూరు, ఆగస్టు 20, ప్రభాతవార్త*
దళిత సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 21న చేపడుతున్న దేశ వ్యాప్త బంద్‌ను మహబూబాబాద్ జిల్లాలో విజయవంతం చేసేందుకు అన్ని వర్గాలు సహకరించాలని మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జం రమేష్ విజ్ఞప్తి చేసారు.

# భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

మహబూబాబాద్,ఆగస్టు20,ప్రభాతవార్త
రానున్న ఐదు రోజులు భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర రెవెన్యూ,సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా భారి వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లాస్థాయి అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రాణ, ఆస్థినష్టం జరుగకుండా చూసుకోవాలన్నారు.



రాష్ట్రవ్యాప్తంగా ఎల్‌ఆర్ఎస్, ధరణి ధరఖాస్తులు అధికశాతం పెండింగ్‌లో ఉన్నాయని వాటిని పరిశీలించి అర్హత గల ధరఖాస్తులను ప్రభుత్వ నిబంధనల మేరకు ఆమోదించాలన్నారు. రెవెన్యూ, ఎల్ఆర్ఎస్‌లకు సంబంధించి జిల్లాలకు ప్రత్యేక అధికారులను నియమించాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందించాలని కోరారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్లు లెనిన్‌వత్స్ టోప్పో, డేవిడ్, ఆర్డీవోలు అలివేలు, నర్సింహరావు, డిపిఒ హరిప్రసాద్, ఈఈ భీమ్లనాయక్, తహశీల్దార్లు భగవాన్‌రెడ్డి, భద్రకాళి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మార్కెటింగ్‌శాఖ డైరెక్టర్‌ను కలసిన దడవై సంఘం

మహబూబాబాద్,ఆగస్టు20,ప్రభాతవార్త



రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ డైరెక్టర్‌గా అదనపు బాధ్యతలు స్వీకరించిన ఐఎఎస్ ఉదయ్‌కుమార్‌ను రాష్ట్ర మార్కెట్ దడవై సంఘం అధ్యక్షుడు సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు సమస్యలను విన్నవించగా ఓపికగా విని న్యాయమైన సమస్యలను కచ్చితంగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. రాష్ట్ర కమిటీ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## దోమలు ప్రజారోగ్యానికి ప్రధాన శత్రువులు

మహబూబాబాద్,ఆగస్టు20,ప్రభాతవార్త
దోమలు ప్రజారోగ్యానికి ప్రధాన శత్రువులని జిల్లా ఉప మాస్‌మీడియా



అధికారి ప్రసాద్ అన్నారు. మంగళవారం ప్రభుత్వ ఫార్మసి కళాశాలలో ఇంచార్జ్ డాక్టర్ కేదారేశ్వరి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1897ఆగస్టు20న సర్ రోనాల్డ్ రాస్ అనే శాస్త్రవేత్త మలేరియా వ్యాధి దోమల ద్వారా వ్యాప్తి చెందుతుందని ప్రపంచానికి చాటి చెప్పాడన్నారు. దీంతో ఆగస్టు 20న ప్రపంచ దోమల దినోత్సవంగా జరుపుకుంటామని అన్నారు. దోమలు మురికి నీటిలో నిల్వ ఉంటాయని అవి వ్యాధులకు కారకం అవుతాయని వాటి నిర్మూలనకు చుట్టుప్రక్కల నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రై ఫ్రైడే నిర్వహించాలన్నారు. జ్వరం వచ్చిన వారందరు విధిగా ఆరోగ్య కార్యకర్తలచే చికిత్స తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, రవీందర్‌రావు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్పైని కలసిన కాంగ్రెస్ నాయకులు

కురవి,ఆగస్టు20,ప్రభాతవార్త
మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్సై



సతీష్, ఏఎస్సై వెంకన్నను మంగళవారం కురవి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నారాయణ రాజేంద్ర కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బొకే అందజేసి శాలువాతో సత్కరించారు. ఆయన వెంట ఎస్ఎంసి చైర్మన్ మిర్యాల లక్ష్మయ్య, ఎస్సిసెల్ మండల అధ్యక్షుడు కామిండ్ల వీరన్న, ఆనందం, నాగరాజు, వీరన్న, శ్రీనివాస్, నాగరాజు, వీరన్న, కత్తి వెంకన్న తదితరులు ఉన్నారు.

## అత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలి

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,ఆగస్టు20,ప్రభాతవార్త



కోల్‌కతలోని ఆర్‌జి ఆర్ హాస్పిటల్‌లో ట్రైనింగ్ వైద్యురాలిపై అత్యాచారం చేసి అతికిరాతకంగా హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని తెలంగాణ గిరిజన సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు గుగులోతు కిషన్‌నాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక అంబేద్కర్‌సెంటర్‌లో దళిత, గిరిజన ప్రజా సంఘాలతో కలసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కళాశాల ప్రిన్సిపల్ సందీప్‌ఘోష్‌పై హత్యాచార కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఆ రాష్ట్ర అసమర్థ మహిళ ముఖ్యమంత్రి మమత బెనర్జీ తన పదవికి రాజీనామ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కేసును తప్పుదారి పట్టించేందుకు ప్రిన్సిపల్ మొదటగా ఆత్మహత్యగా చిత్రీకరించారని ఈ ఘటనలో కేవలం ఒక్క నిందితున్ని పట్టుకొని చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. వెంటనే డాక్టర్ మౌమిత హత్యకు బాధ్యులైన వారితో పాటు వారి వెనుక ఉన్న రాజకీయ గుండాలను అదుపులోకి తీసుకొని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ గుగ్గిళ్ళ పీరయ్య, ఎల్‌హెచ్‌పిఎస్ భీమానాయక్, కెవిపిఎస్ రామ్మూర్తి, మైనార్టీ సంఘం ఎక్బాల్, మోహన్‌నాయక్, మహేందర్, బిక్షపతి, భీమా, మంగిలాల్, వెంకన్న, ఖాదర్‌పాషా, నేతాజి, శ్రీనివాస్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



మరిపెడ,ఆగస్టు20,ప్రభాతవార్త
డోర్నకల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే(మాజి గిరిజన శాఖ మంత్రి) డిఎస్ రెడ్యానాయక్ జన్మదిన వేడుకలను మంగళవారం చిన్నగూడూరు మండలం ఉగ్గంపల్లిలోని మంచ్యాతండాలోని తన నివాసంలో నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు భారీ కేక్ కట్‌చేసి గజమాలతో ఎమ్మెల్యే దంపతులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి తేజావత్ శారధరవీందర్, మాజి ఎంపిపి గుగులోతు అరుణరాంబాబు, మున్సిపల్ చైర్‌పర్సన్ గుగులోతు సింధూరకుమారి, ఎ1 కాంట్రాక్టర్ అచ్యుతరావు, మాజి ఎంపిపి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

### వైరా మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుని ఎన్నికల నోటిఫికేషన్

వైరా, ఆగస్ట్20,ప్రభాతవార్త:
వైరా మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఎన్నికల తేదిని ఎన్నికల అధికారి చారుగుండ్ల వెంకటలక్షినమ నర్సింహరావు ప్రకటించారు. శ్రీవాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు ఆగస్ట్25వ తారీఖు ఆదివారం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నామినేషన్లు స్వీకరిస్తారని రెండు గంటలకు స్క్రూట్నీని అనంతరం లిస్ట్ ప్రకటిస్తామని తెలిపారు. అదేరోజు మూడు గంటల నుండి నాలుగు గంటల వరకు నామినేషన్ ఉపసంహరణ ఉంటుందని, అనంతరం పోటీదారుల లిస్ట్ ప్రకటిస్తామని ఎన్నికల అధికారి తెలిపారు. నామినేషన్ రుసుమును రూ.2వేలుగా నిర్ణయించామని తిరిగి చెల్లించబడని పేర్కొన్నారు. సెప్టెంబర్ ఫస్ట్ తారీఖున ఉదయం 10గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఎన్నికలు జరుగుతాయని అదే రోజు సాయంత్రం ఐదు గంటలకు ఓట్ల లెక్కింపు ఉంటుందని తెలిపారు. ఎన్నికల అధికారుల డిక్లరేషన్ అనంతరం ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు వనమా సూరి గెలుపొందిన అభ్యర్థిని ప్రకటిస్తారని తెలిపారు. ఎన్నికలు పోటీ చేయు అభ్యర్థులు నియమ నిబంధనలో తప్పనిసరిగా పాటించాలని వైరా మండలంలో ఆర్యవైశ్య సంఘం శాశ్వత సభ్యత్వం రెండు సంవత్సరాలు పూర్తయి ఉండాలని, గతంలో రెండు పర్యాయాలు మండల అధ్యక్షుడిగా పనిచేసిన వారు ఎన్నికల్లో పోటీ చేయడానికి అనర్హులని, ఐవిఎఫ్ వాస్ సంస్థల్లో ఏ పదవి కలిగి ఉండరాదని, గతంలో ఎప్పుడైనా ఐపిటిషన్ చేసిన వారు పోటీకే అనర్హులని నర్సింహరావు స్పష్టం చేశారు. ఎన్నికలపర్యవేక్షకులుగా వనమా విశ్వేశ్వరరావు,వనమా కిరణ్ ఉమార్, నూకల శ్రీనివాసరావు నిర్వహిస్తారని ఎన్నికల అధికారులు మహంకాళి వెంకట శ్రీనివాసరావు, వంగవీటి రాజశేఖర్ నిర్వహిస్తారని తెలిపారు.

### మాజీ ప్రధాని రాజీవ్‌గాంధికి ఘన నివాళులు



వైరా, ఆగస్ట్20,ప్రభాతవార్త:
భారత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధి 81వ జయంతి వేడుకలు వైరా నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. రాజీవ్‌గాంధి దేశం కోసం ప్రాణత్యాగం చేసిన గొప్ప నాయకత్వం కలిగిన నాయకుడు భారతదేశానికి కంప్యూటర్‌ని పరిచయం చేసిన నాయకుడని, యువతకి 18 సంవత్సరాలకే ఓటు హక్కు వచ్చేలా కృషి చేసిన నాయకుడు రాజీవ్‌గాంధి అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైరా మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, పొదిల హరినాథ్, కట్ల రంగారావు, బొళ్ళ గంగారావు, మిట్టపల్లి నాగేశ్వరరావు, మచ్చా వెంకటేశ్వరరావు(బుజ్జి), కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### పేకాటరాయుళ్ల అరెస్టు

పినపాక, ఆగస్టు 20, ప్రభాతవార్త :
పాత రెడ్డిపాలెం శివారులో పేకాట ఆడుతున్న పలువురిని స్థానిక ఇబయ్యారం పోలీసులు మంగళవారం దాడి చేసి పట్టుకున్నారు. సబ్ ఇన్స్‌పెక్టర్ రాజకుమార్ తెలిపిన వివరాలు ప్రకారం విశ్వసనీయ సమాచారం మేరకు పాత రెడ్డిపాలెం శివారులో పేకాట ఆడుతున్న వ్యక్తులను ఏడుళ్ళ బయ్యారం సిఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎస్ఐ సిబ్బందితో కలిసి పేకాట స్థావరం పై దాడి చేసి ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి 6,100 రూపాయల నగదు, 8 ద్విచక్రవాహనాలు, 7 సెల్‌ఫోన్స్ సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కి తరలించి, వారిపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా పోలీసులకు దొరకకుండా పరారిలో ఉన్న వెంకనరటావు పేట గ్రామానికి చెందిన 5 నుంచి 7 మంది పేకాటరాయుళ్ళను సైతం అదుపులోకి తీసుకోనడం జరుగుతుంది అని ఎస్ఐ రాజ్ కుమార్ తెలిపారు.

## విద్యాభివృద్ధిలో "ఉత్తమ" కృషి

**- హుజూర్‌నగర్‌కు ప్రభుత్వ ఐటిఐ కళాశాల మంజూరు**

**- ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలకు చెరొక రూ.కోటి మంజూరు**

**- ఉత్తమ్ అభివృద్ధికి జేజేలు పలుకుతున్న మేధావులు, విద్యార్థులు**




*హుజూర్‌నగర్‌టౌన్ ఆగస్టు 20 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ నియోజకవర్గ కేంద్రంగా విద్యాభివృద్ధి కోసం పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చేస్తున్న కృషికి ప్రజలు, విద్యార్థులు, మేధావులు బ్రహ్మరథం పడుతున్నారు. 2023లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అభివృద్దే ధ్యేయంగా నియోజవర్గంలో ఎన్నో కోట్ల రూపాయలతో రహదారుల నిర్మాణం, ఎన్‌ఎస్పీ కాలువల ఆధునీకీకరణ, లిఫ్ట్ ఇరిగేషన్‌ల మంజూరుతోపాటు ఇందిరమ్మ



మోడల్ సింగిల్ బెడ్ రూం గృహాల ఆధునీకరణల అభివృద్ధి కార్యక్రమాలతోపాటు ఈ ప్రాంత విద్యార్థుల కోసం నియోజకవర్గంలో ఉన్న సిమెంట్ ఫ్యాక్టరీలు, రైస్ మిల్లులు, ఇతర పరిశ్రమలలో విద్య, ఉపాధి అవకాశాల కల్పనలో భాగంగా నూతనంగా పట్టణ పరిధిలోని ఫణిగిరిగట్టు వద్ద ఐటిఐ కళాశాల మంజూరు చేయడం, కళాశాల నిర్మాణంలో భాగంగా రూ.6.05 కోట్లతో సాంకేతిక విద్యలో వచ్చిన నూతన టెక్నాలజీ ఆధారంగా వృత్తి శిక్షణ కోర్సులు నేర్చుకునేందుకు అవసరమైన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ షెడ్ల నిర్మాణ పనులు చురుగ్గా జరుగుతున్నాయి. ఐటిఐ కళాశాల భవన నిర్మాణం కోసం మరో రూ.20 కోట్లు మంజూరు చేయించేందుకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కృషి చేస్తున్నారు. అలాగే నియోజకవర్గ కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అదనపు గదుల నిర్మాణం, ఇతర అభివృద్ధి సౌకర్యాల కోసం రూ.1 కోటి మంజూరు చేయడంతో పాటు పట్టణంలోఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధి, అదనపు తరగతి గదుల నిర్మాణం కోసం మరో రూ. కోటి కేటాయించి పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా ఇంటర్, డిగ్రీ, సాంకేతిక విద్యను నేర్చుకునేందుకు కోట్లరూపాయల మంజూరు తో ప్రత్యేకంగా కృషి చేస్తున్న మంత్రి ఉత్తమ్ నిజంగా ఉత్తముడేనని ఈ ప్రాంత ప్రజలు, విద్యార్థులు, మేధావులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం సూర్యాపేట జిల్లాలో రెండు డిగ్రీ కళాశాలలుండగా కోదాడలోని ప్రైవేట్ డిగ్రీ కళాశాలగా 1968లో స్థాపించబడి అనంతరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలగా గుర్తింపు పొందిన తర్వాత తిరిగి ఉమ్మడి రాష్ట్రంలో నాడు మంత్రిగా ఉన్న ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కృషితో టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టుల మంజూరుతో హుజూర్‌నగర్‌కు ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరు చేసి రూ.5 కోట్లతో 2012-13 సంవత్సరాల్లో కళాశాల భవన నిర్మాణం పూర్తి చేయబడి 2013లో కళాశాల ప్రారంభమై ప్రస్తుతం నడుస్తుండగా తిరిగి మరో సారి ఉత్తముడు 2023లో కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత తన హయాంలో మంజూరైన మాస పుత్రిక అయిన డిగ్రీ కళాశాల అభివృద్ధికి తిరిగి రూ.కోటి మంజూరు చేసి అభివృద్ధి చేయడాన్ని ఈ ప్రాంత ప్రజలు ఆయన విద్యాభివృద్ధికి చేస్తున్న కృషిని గొప్పగా చెప్పుకుంటు అభినందనలు తెలుపుతున్నారు.

## పసుమర్తి చందర్‌రావును పరామర్శించిన ఎమ్మెల్యే రాగమయి



*కల్లూరు, ఆగస్టు 20, ప్రభాతవార్త*

కల్లూరు పట్టణ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పసుమర్తి చందర్‌రావు గత కొద్ది రోజులుగా జ్వరంతో బాధపడుతూ హైద్రాబాద్‌లో చికిత్స తీసుకుంటుండగా మంగళవారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి పరామర్శించి, ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకుని కల్లూరు రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొని ప్రజలను చైతన్య వంతులను చేయాలని కోరారు. అనంతరం అక్కడ ఉన్న వైద్యులతో మాట్లాడి పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు.

## అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహనలు



*కల్లూరు, ఆగస్టు 20, ప్రభాతవార్త*

కల్లూరు ప్రైవేట్ ఆసుపత్రులలో అగ్ని ప్రమాద నివారణలపై అవగాహన కార్యక్రమాలు, సదస్సులు ప్రత్యక్షంగా ఆసుపత్రి సిబ్బందికి అగ్ని ప్రమాద సమయంలో రక్షణ విధానం, పరికరాల వినియోగంపై, ఉపయోగంపై ప్రత్యక్షంగా, పరోక్షంగా వినియోగించే విధానంపై సత్తుపల్లి అగ్ని ప్రమాద నివారణ కేంద్రం సిబ్బంది అవగాన కల్పించారు. మంగళవారం కల్లూరులోని డాక్టర్ మాధవి ఆసుపత్రిలో అవగాహన కార్యక్రమం నిర్వహించి, ప్రమాద నివారణపై ప్రత్యక్షంగా అనుమతి పత్రాలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది వెంకటేశ్వరరావు, గండి వినోద్‌బాబు, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో కల్లూరు విద్యార్థికి కాంస్య పథకం



*కల్లూరు, ఆగస్టు 20, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీలలో ఖమ్మం జిల్లా జట్టు కాంస్య పథకాన్ని కైవసం చేసుకుంది. ఈ జట్టులో హాకీంపేట క్రీడా పాఠశాలలో పదో తరగతి చదువుతున్న కల్లూరు శాంతినగర్‌కు చెందిన బాలిక మాచిపోగు లాస్య ఫుట్ బాల్ రాష్ట్ర స్థాయి పోటీలలో కాంస్య పథకం సాధించడం పట్ల హకీంపేట క్రీడా పాఠశాల స్పోర్ట్స్ అధికారి రతన్ బోస్ కోచ్ అభినందించారు. కల్లూరు మండల వ్యాయామ ఉపాధ్యాయులు, ప్రముఖులు, ప్రజాప్రతినిధులు హర్షిస్తూ అభినందించారు

## రైతు ఋణమాఫీపై సమస్య పరిష్కారం కోసం దరఖాస్తుల స్వీకరణ

*పెనుబల్లి, ఆగస్టు 20, ప్రభాతవార్త*



మండల కేంద్రమైన పెనుబల్లి రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా రైతులకు వరి పంటలో యాజమాన్య పద్ధతులు, శాస్త్రవేత్తలు మరియు రైతు ఋణమాఫీలో ఉన్నతాధికారులచే సందేహ నివృత్తి నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి కార్యక్రమం తరువాత రైతు ఋణమాఫీపై సమస్య పరిష్కారం కోసం దరఖాస్తులు స్వీకరించారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## పెత్తందారులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి



*తల్లాడ, ఆగస్టు 20, ప్రభాతవార్త*

నిజాంబాద్ జిల్లా జక్రాన్‌పల్లిలో రజకులను సాంఘీక బహిష్కరణ చేసిన నేపధ్యంలో పెత్తందారులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కోరుతూ మండల పరిధిలోని అన్నారుగూడెంలో మంగళవారం రజక వృత్తిదారుల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ముచ్చింతల నరసింహారావు ఆధ్వర్యంలో ఐలమ్మ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ముచ్చింతల మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు, కలెక్టర్ జక్రంపల్లి గ్రామాన్ని సందర్శించి ప్రజలకు న్యాయం చేయాలని, పెత్తందారులను కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అన్నారుగూడెం గ్రామ సంఘం అధ్యక్షులు తాళ్ళూరి బుల్లి రాములు, గ్రామ కార్యదర్శి తాళ్ళూరి నరసింహారావు, సంఘం పెద్దలు తాళ్ళూరి రాములు, ముచ్చింతల చెన్నయ్య, ముచ్చింతల ఎల్లారావు, కొమరరాజు రాములు, తాళ్ళూరి పున్నారావు, తాళ్ళూరి చిన్నారావు, తాళ్ళూరి నాగేశ్వరరావు, ముచ్చింతల అప్పయ్య, తాళ్ళూరి సాంబ, చింతకాలయ రాములు, తాళ్ళూరి శ్రీను, ముచ్చింతల కోటమ్మ, తాళ్ళూరి గోపయ్య తదితరులు పాల్గొన్నారు.

## షరతులు లేని రుణమాఫీ చేయాలని ధర్నా



*తల్లాడ, ఆగస్టు 20, ప్రభాతవార్త*

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఎన్నికల వాగ్దానాన్ని ప్రతి రైతుకు రెండు లక్షల వరకు రుణమాఫీ ఎటువంటి షరతులు లేకుండా కల్పించాలని కోరుతూ మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామంలో రైతు సంఘం తల్లాడ మండల కమిటీ ఆధ్వర్యంలో కుర్నవల్లి ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, సహకార సంఘం ముందు మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో జిల్లా రైతు సంఘం నాయకులు శీలం సత్యనారాయణరెడ్డి,ఐలూరి రామిరెడ్డి, కట్టా దర్గయ్య, పామర్తి సత్యం, ఐలూరి వెంకట నారాయణరెడ్డి, ఐలూరి ఆనందరెడ్డి, ఐలూరి శ్రీనివాసరెడ్డి, సేకం రెడ్డి, అప్పిరెడ్డి, షేక్ మౌలాసాహెబ్, గుర్రాల గోపాలకృష్ణారెడ్డి, ఐలూరి గోవర్దన్‌రెడ్డి, ఐలూరి శివారెడ్డి, శీలం రామకృష్ణారెడ్డి, పోతురాజు వెంకటయ్య, ఐలూరి సత్యనారాయణరెడ్డి, ఐలూరు వెంకట కోటారెడ్డి, బి. కోటేశ్వరరావు, బి. భాస్కరరావు, శీలం వెంకటేశ్వరరెడ్డి, ఐలూరు అనంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సమష్టి కృషితోనే డ్రగ్స్ రహిత సమాజం

*ప్రభాతవార్త,సూర్యాపేట:*

డ్రగ్స్ నిర్మూలన కోసం అన్ని శాఖలు ఒకటిగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్లోని కలెక్టర్ సమావేశ మందిరంలో నషాముక్తి భారత్ అభియాన్ జిల్లా స్థాయి కమిటీ సమావేశం కమిటీ సభ్యులతో నిర్వహించారు. యువతకు, పెద్దలకు అవగాహన కలిగేలా కార్యక్రమాల నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు, డిఎస్పి రవి, ఆర్డీవోలు సత్యనారాయణ,శ్రీనివాసులు,కే.నరసింహారావు, మల్లయ్య, పాల్గొన్నారు.

## నూతన మైనార్టీ గురుకుల కళాశాల ప్రిన్సిపల్‌ను కలిసిన మైనార్టీ సెల్ నాయకులు



*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

భద్రాచలం పట్టణంలోని చర్ల రోడ్డు నందు గల తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్‌గా బాధ్యతలు స్వీకరించిన రాజా సమ్మయ్యను భద్రాచలం పట్టణ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఎం.డీ.అరిఫ్ మాట్లాడుతూ .. క్రమశిక్షణ, విద్యాబోధనలో ఆహార విషయంలో కార్పొరేట్ పాఠశాలలకు, కాలేజీలకు ఏ మాత్రం తీసిపోకుండా ఇక్కడ విద్యను అందిస్తున్నామని, ఆరోగ్య విషయాలలో తగు జాగ్రత్తలు తీసుకుంటూ పిల్లలను ఉపాధ్యాయుల పర్యవేక్షణలో, క్రమశిక్షణతో పాఠశాల, కళాశాలను నడిపిస్తున్నామని ప్రిన్సిపల్ రాజా సమ్మయ్య తెలియజేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్కే ఆలీం, గౌరవ అధ్యక్షుడు ఎస్కే ఉస్మాన్, ప్రధాన కార్యదర్శి ఎస్కే ఖాసీంపాషా, సహాయ కార్యదర్శి సైరుద్దీన్, మైనార్టీ సెల్ నాయకులు ఎం.డీ.బాబాజీ పాల్గొన్నారు.

## రాజీవ్‌గాంధీకు ఘననివాళులు అర్పించిన మైనార్టీ సెల్ నాయకులు



*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

భద్రాచలం జూనియర్ కళాశాల సెంటర్‌లో దివంగత భారత మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్‌గాంధీ జన్మదినంను పురస్కరించుకుని పట్టణ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు ఎం.డీ ఆరిఫ్ మాట్లాడుతూ .. భారతదేశంలోని ఐటీ రంగానికి పునాదులు వేసిన మార్గదర్శి దేశ సేవకు జీవితాన్ని ధారబోసిన మహావ్యక్తి రాజీవ్‌గాంధీ అని, ఆయన చేసిన సేవలు ఎప్పటికి ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్కే అలీమ్, గౌరవ అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి ఎస్కే ఖాసీంపాషా, సహాయ కార్యదర్శి ఎస్కే సైరుద్దీన్ మైనార్టీ సెల్ నాయకులు ఎం.డీ.బాబాజీ పాల్గొన్నారు.

## హత్య కేసులో ముగ్గురు నిందితుల అరెస్ట్

*నేరేడుచర్ల ఆగష్టు 20 ప్రభాతవార్త*

బక్కయ్యగూడెం గ్రామంలో జరిగిన ఘర్షణలో మహ మ్మద్ షేక్ జానీ (47) చికిత్స పొందుతూ మృతి చెందగా నిందితులను మంగళవారం అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచినట్లు ఎస్ఐ రవీందర్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం బక్కయ్యగూడెం గ్రామానికి చెందిన మహ మ్మద్ షేక్ మీరా,మహ్మద్ షేక్‌జాన్, మహ మ్మద్ షేక్ ఆశాబి ముగ్గురు కలిసి పాత కక్షలు, కుటుంబ తగాదాలను దృష్టిలో పెట్టుకొని ఈనెల 15వ తేది సాయంత్రం కర్రలు, ఇనుపరాడ్‌తో మహ మ్మద్ షేక్ జానీపై దాడి చేశారు. జానీ భార్య సన్నీబి గ్రామంలోని ఆర్ఎంపి డాక్టర్ వద్దకు తీసుకువెళ్లి ప్రాథమిక చికిత్స చేయించింది. రాత్రి ఇంటి వద్దనే ఉన్న జాని ఈనెల 16వ తేదీన సూర్యాపేటలోని శ్రీరామ్ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించి చికిత్స చేయించింది. అక్కడ పరిస్థితి విషమంగా ఉండటంతో ఈనెల 17న హైద్రాబాద్ బిఎన్.రెడ్డి నగర్‌లోని వెల్‌నెస్ ఆస్పత్రికి తీసుకు వెళ్లారు. పరిస్థితి విషమించడంతో అక్కడి ఆస్పత్రి వైద్యులు సమాచారం ఇవ్వడంతో భార్య ఆశాబి ఈనెల 18న ఉదయం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది.

## మిషన్ భగీరథ కార్మికుల బకాయి వేతనాలు చెల్లించాలి




*చర్ల ప్రభాతవార్త :*

చర్ల మండలంలోని గజా కంపెనీ నిర్వాహంలో పనిచేస్తున్న మిషన్ భగీరథ కార్మికులకు రెండు నెలల బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని సీఐటీయూ భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు కే.బ్రహ్మాచారి డిమాండ్ చేశారు. చర్ల మండలంలో జరిగిన మిషన్ భగీరథ కార్మికుల యూనియన్ సమావేశంలో ఆయన మాట్లాడారు. బకాయి వేతనాల కోసం గజా కంపెనీ మేనేజర్ భాస్కర్‌రెడ్డితో ఫోన్ ద్వారా సంప్రదించారు. స్పందించిన కంపెనీ మేనేజర్ సంవత్సరన్నర కాలంగా ప్రభుత్వం నుంచి బిల్లులు రాలేదని, అందువలనే జీతాలు చెల్లించలేని పరిస్థితి ఏర్పడిందని అన్నారని, ఇది సమంజసం కాదని, ప్రభుత్వానికి, కంపెనీకు మధ్య లావాదేవీలకు సంబంధించి కార్మికుల బాధ్యత కానది, కార్మికులకు జీతాలు చెల్లించాల్సిన బాధ్యత కంపెనీ యాజమాన్యంపై ఉందని అన్నారు. లేదంటే సీఐటీయూ ప్రత్యక్ష పోరాటాలకు సిద్ధమవుతుందని హెచ్చరించారు. సీఐటీయూ కార్యాలయంలో జరిగిన సమావేశానికి తెలంగాణ మిషణ్ భగీరథ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ మండల అధ్యక్షుడు రావుల కిషోర్ అధ్యత వహించగా కార్యదర్శి సోడి పృధ్వీ, మండల నాయకులు బీ.వినోద్‌కుమార్, కణితి రాజేష్, కూషిన నవీన్, బర్రా లీలావాసుగౌడ్, గడిదేశి విద్యాసాగర్, జీ.సాయి, మజ్జూరి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వాగ్దానాల అమలుకై ఉద్యమిద్దాం

*చర్ల ప్రభాతవార్త :*

చర్ల మండలం పరిధిలోని తేగడ గ్రామంలో ఆగష్టు 22వ తేదీన హైద్రాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద జరగనున్న ధర్నాను జయప్రదం చేయుటకై సంబంధిత వాల్ పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి కొండా కౌశిక్ మాట్లాడుతూ .. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్ధానాల అమలుకై ఆగష్టు 22వ తేదీన ఛలో హైద్రాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆ పార్టీ కార్యకర్తలకు, సానుభూతిపరులకు ఆయన మంగళవారం పిలుపునిచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరికి తెల్ల రేషన్‌కార్డులు ఇవ్వాలని, స్థలం లేని వారికి ఇంటి స్థలం ఇచ్చి రూ.10లక్షల గృహ నిర్మాణానికై చెల్లించాలని పోడు సాగుదారులందరికి పట్టాలను, అలాగే సాగు హక్కులను కల్పించాలని ఆయన అన్నారు. వ్యవసాయ కార్మికులకు ప్రకటించిన 12వేల జీవన భృతిని వెంటనే అమలు చేయానలి జీవన వ్యాయానికి అనుగుణంగా పెంచాలని, అర్హులైన వారందరికి ప్రభుత్వ వాగ్ధానం ప్రకారం పెన్షన్‌లను ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమస్యలన్నింటికి పరిష్కారంకై హైద్రాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద ఆగష్టు 22వ తేదీన జరగనున్న ఛలో హైద్రాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన పార్టీ కార్యకర్తలకు, సానుభూతిపరులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు చెన్నం మోహన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## దేశానికి రాజీవ్ చేసిన సేవలు గొప్పవి

*హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్టు 20 ప్రభాతవార్త*

భారత దేశానికి రాజీవ్ గాంధీ చేసిన సేవలు గొప్పవని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్‌రావు, ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార ్యదర్శి యరగాని నాగన్నగౌడ్‌లు అన్నారు. మంగళవారం భారత మాజీ ప్రధాని, దివంగత నేత రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను హుజూర్‌నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని రాజీవ్ గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలువేసి నివాళులరి ్పంచారు. అనంతరం వారు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ భారతదేశ ప్రధానిగా, జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించి దేశంలో ఐటి కమ్యూనికేషన్, టెలికాం రంగాలను ఎంతగానో అభివృద్ధి చేసి అంతర్జాతీయ స్థాయిలో భారత దేశ గొప్పతనాన్ని చాటారని అన్నారు. రాజీవ్ గాంధీ సాంకేతికపరంగా తీసుకు వచ్చిన విప్లవాత్మక మార్పుల వలన నేడు దేశం అనేక రంగాలలో అభివృద్ధిపథంలో ముందుంచిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ అన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ మన్సూర్ అలీ, వల్లపుదాసు కృష్ణ, ముశం సత్యనారాయణ, కుక్కడపు మహేష్, ఎడ్ల విజయ్, యోహాన్, ముక్కంటి, చింతకాయల రాము, లచ్చిమళ్ల నర్సింహారావు, ఎడవెల్లి వీరబాబు, బొడ్డు గోవిందరావు, రామ్మూర్తి, రజాక్ బాబా, హనీఫ్, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## షరతులు లేకుండా సర్కార్ రైతులందరికి రుణాలను మాఫీ చేయాలి



*కామేపల్లి, ఆగష్టు 20 ప్రభాతవార్త:*

షరతులు లేకుండా సర్కార్ రైతులందరికి రుణాలను మాఫీ చేయాలని తిరిగి పంట రుణాలను బ్యాంకుల ద్వారా అందించి ఆదుకోవాలనిడిమాండ్ చేస్తూ అఖిలపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో మండల కేంద్రమైన కామేపల్లిలో మంగళవారం భారీ ప్రదర్శన,తహశీల్దార్ కార్యాలయం ఎదుట మూడు గంటల పాటుధర్నా నిర్వహించారు.డిమాండ్లతో కూడిన మెమెరాండంను సీనియర్ అసిస్టెంట్ జ్యోతికి,ఏవో బి.తారాదేవికి అందజేశారు.అనంతరం జరిగిన సమావేశంలో రైతు సంఘం జిల్లాఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ,జిల్లా నాయకులు మూడు కృష్ణప్రసాద్ నాయక్,ఇంజం నాగభూషణం,ఏపూరి లతాదేవి,ఎన్వి రాకేష్,మల్లెంపాటి శ్రీనివాసరావు,బాగం రంగరావు,జర్పలరామారావు,కొనకంచి శంకర్‌రావు,చిప్పలపల్లి శ్రీనివాసరావు మాట్లాడారు.సిఎం రేవంత్‌రెడ్డి ఎన్నికలకు ముందు అనంతరం చేసిన వాగ్ధానాలను అమలు చేసి చిత్తశుద్ధిని చాటుకోవాలని కోరారు.అరకొరగా రుణాలను మాఫీ చేయడం,అన్నదాతలను షరతుల పేరుతో అవస్థలకు గురిచేస్తే సహించమని హెచ్చరించారు.అవసరమైతే ఆందోళనలను మరింతఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు బదావత్ శ్రీనివాస్,ఆదూరి ప్రసాద్,పోలూరి రామచంద్రయ్య,కొమ్మినేని భద్రయ్య,కోలా అప్పారావు,అజ్మీర రాజు నాయక్,డి.వీరన్న,రాంజీ,రాయల వెంకన్న,మంచాల వెంకన్న,తాటిపల్లి నరసింహారావు,బత్తుల వెంకటస్వామి,మధార్,బద్రు,జర్పల శేషమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి చేయూత

*కామేపల్లి, ఆగష్టు 20 ప్రభాతవార్త:*



తిరుమల స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆ ట్రస్ట్ చైర్మెన్ చల్లా తిరుమలరావు బాధిత కుటుంబానికి మంగళవారం సామాగ్రి అందజేశారు.ఖమ్మం భూదాన్ కాలనీలో అగ్ని ప్రమాదంలో ఇల్లు కాలిపోయి నిరాశ్రయులైన కోనేటి ఉషా వెంకన్న దంపతులకు నేనున్నా అని భరోసా ఇచ్చి తనవంతు సాయంగా సరుకులు,ప్యాన్,బిందెను ట్రస్ట్ ద్వారా అందజేశారు.కాగా దాత చల్లా తిరుమలరావు దాతృత్వంకు బాధిత కుటుంబీకులు కృత్ఞతలు తెలిపారు.

## క్షేత్రపాలకునికి పంచామృత అభిషేకం

*హుజూర్‌నగర్‌రూరల్ ఆగష్టు 20 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీఆదివరాహ లక్ష్మినరసింహ వేణుగోపాలస్వామి దివ్యక్షేత్రంలో క్షేత్రపాలకుడు శ్రీఆంజనేయస్వామివారికి మంగళవారం పంచామృ తాభిషేకాలు నిర్వహించారు. స్వామివారికి అర్చకులు 108 తమలపా కులచే ఆకు పూజ, గంధ సింధూరం, పానకం, వడపప్ప, పండ్లు, నారికేళము, పులిహోర, వడమాల, ప్రసాద నివేదనాలతో పూలదండ అలంకరణ సహిత పూజా కార్యక్రమం ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన నరసింహ పద్మ దంపతులు, శ్రీకాంతా చార్యులు దంపతులు, మనోహర్, శ్రీధర్, బ్రహ్మంలకు ఆలయ కమిటి వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణ అధికారి ఎం.పి.లక్మణరావు, ముడుంబై హరీష్‌కుమారాచార్యులు, గుమ్మిత గోవిందరెడ్డి, పాల్గొన్నారు,

# వైద్యులు దేవుడితో సమానం





**-మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి**

**ములకలపల్లి, ఆగస్టు 20 ప్రభాతవార్త:**

వైద్యులు దేవుడితో సమానమని, ప్రజలకు సేవ చేసేందుకే వైద్యులు ఉన్నదని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని మంగపేట గ్రామంలో రూ.1.56కోట్ల వ్యయంతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనాన్ని పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురామరెడ్డి, ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, కలెక్టర్ జితేష్‌వి పాటిల్‌తో కలిసి ప్రారంభించారు. ఈ క్రమంలో ముందుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో మొక్కను నాటారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలోని గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి పంచాయతీరాజ్ శాఖ అధికారులతో ఇంకా చేయాల్సిన భవన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లా వైద్యశాఖ అధికారితో మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కావల్సిన పరికరాలు, మందులు, సిబ్బంది తదితర అవసరాలకు సంబంధించి నివేదికలు కలెక్టర్‌కు అందజేయాలని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్యులతో మాట్లాడుతూ వైద్యులు దేవుడితో సమానమని ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్యం అందించాలని, పల్లె ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో ఉండాలనే ఆశయంతో పక్కా భవనాలు నిర్మించడంతో పాటు వైద్య సిబ్బంది, మందుల కొరత లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సిబ్బంది తమ విధులు సక్రమంగా ప్రజలకు సేవలందించాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్ని సౌకర్యాలు కల్పించి అభివృద్ధి పరచాలని అధికారులను ఆదేశించారు. త్వరలోనే మరలా పరిశీలనకు వస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వ విజయ్‌బాబు, ఆర్‌డిఓ మధు, జిల్లా వైద్యశాఖ అధికారి భాస్కర్‌నాయక్, పంచాయతీ రాజ్‌శాఖ ఇఇ శ్రీనివాస్, ఆర్‌అండ్‌బి ఇఇ వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు, వైద్యశాఖ అధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## భూ నిర్వాసితులకు ప్రభుత్వ పరంగా న్యాయం జరిగేలా చర్యలు

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్**

**ఖమ్మం, ఆగస్టు 20, ప్రభాతవార్త:**

భూ నిర్వాసితులకు ప్రభుత్వ పరంగా న్యాయం జరిగేలా చర్యలు చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. మంగళవారం కలెక్టర్, కలెక్టరేట్‌లోని అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో ఖమ్మం దేవరపల్లి నేషనల్ హైవే దంసలాపురం భూ నిర్వాసితులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఖమ్మం దేవరపల్లి నేషనల్ హైవే ప్రాజెక్టు నగరాన్ని క్రాస్ చేసి దంసలాపురం మీదుగా వెళుతుందన్నారు. ఇందుకై దంసలాపురం వద్ద ఎంట్రీ ఎగ్జిట్ పాయింట్లను నేషనల్ హైవే ప్రతిపాదించి 1.38 ఎకరాల భూసేకరణకు చర్యలు తీసుకుందని ఆయన అన్నారు. ఇందులో 14 మంది భూములు ఉన్నట్లు వ్యవసాయ, వ్యవసాయేతర భూములు ఉన్నట్లు ఆయన అన్నారు. గతంలోను భూమి కోల్పోయిన వారికి మంచి ధర వచ్చేలా చర్యలు తీసుకుంటానని ఆయన తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వులకు లోబడి, సాధ్యమైనంత వరకు అన్ని విధాల భూ నిర్వాసితులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్, ఖమ్మం అర్బన్ మండల తహశీల్దార్ సిహెచ్.స్వామి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దమ్మపేటలో 508 కేజీల గంజాయి పట్టివేత

**రూ ; 1.78 కోట్ల విలువ ఉంటుందని అంచనా**

**అదుపులో ఆరుగురు**

**మిగిలిన వారి కోసం గాలింపు**

**వివరాలు వెల్లడించిన ఎస్పి రోహిత్ రాజ్**



**దమ్మపేట,ఏజెన్సీ,ఆగస్టు ,20,ప్రభాతవార్త ;**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలంలో అచ్యుతపురం వద్ద విశ్వసనీయ సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్,దమ్మపేట పోలీస్‌లు సంయుక్తంగా నిర్వహించిన దాడుల్లో డిసిఎం వాహనంలో గంజాయి భారీగా పట్టుబడింది. దినికి సంబంధించిన వివరాలు జిల్లా ఎస్పి రోహిత్ రాజ్ మంగళవారం దమ్మపేట పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు విలేకరుల సమావేశంలో వెల్లడించారు, గంజాయితో పాటు ఆరుగురిని అదుపులోకి తీసుకున్నామని మిగిలిన వారి కోసం గాలిస్తున్నామని తెలిపారు. అశ్వారావు పేట నుండి కెమికల్ లోడ్‌తో వస్తున్నా ఎమ్‌ఎచ్ 04 కెయు 4949 నంబరు కల డిసిఎచ్ వ్యాన్ తనిఖీ చేయగా కెమికల్ బస్తాల మధ్యలో ఉన్న 508 కేజీల గంజాయిని పట్టుకున్నట్లు తెలిపారు. పట్టుపడ్డ గంజాయి రూ ; 1.78 కోట్ల విలువ ఉంటుందన్నారు. విశాకపట్నం నిక్నమ్ కెమికల్ ప్రైవేట్ లిమిటెడ్ నుంచి దాని కిందా 247 గంజాయి ఫ్యాకెట్‌లు ఒరిస్సాలోని కోరాపూర్ డిస్ట్రిక్ట్ నుంచి నాసిక్ తీసుకువెళ్తున్నారు. అలాగే వీళ్ళు కెమికల్స్ ట్రాన్స్‌పోర్ట్ చేసేది కీర ప్రైవేట్ లిమిటేడ్ పూణే వరకు కెమికల్ లోడ్ వెళుతుందన్నారు. అదేవిధంగా వీళ్ళు మళ్ళీ గంజాయిని ముంబైకి తరలించటం జరుగుతుందన్నారు. ఈ కేసుకు సంబంధించి 6 గురు ఉన్నారని వీరంతా మహారాష్ట్ర,నాసిక్ జిల్లా వాళ్ళని ఎవ్వరైతే గంజాయి సప్లయ్ చేశారో వాళ్ళ దగ్గర పని చేసే వ్యక్తిని అదుపులోకి తీసుకున్న మన్నారు. డ్రైవర్ కోరాపూర్ డిస్టిక్ చెందిన శ్రీను అనే వ్యక్తి మిగిలిన వారు నాసిక్,ముంబైలో గంజాయిని చిన్నచిన్న ఫ్యాకెట్లు చేసి వివిద చోట్ల అమ్ముతున్నా ఆరుగురు అప్‌కమింగ్‌లో ఉన్నారని తెలిపారు. టాస్క్ ఫోర్స్,దమ్మపేట పోలీస్‌లు భారీ ఎత్తున గంజాయిని పట్టుకోవటం జరిగిందని తెలంగాణ రాష్ట్రప్రభుత్వం గంజాయిపై ఉక్కు పాదం మోపిందని దాంట్లో భద్రాద్రి కొత్తగూడె జిల్లా మొదటి స్థానంలో ఉందన్నారు.



కాలేజీల్లో,గ్రామల్లో,సిక్రెట్ ప్లేసుల్లో గంజాయి సేవిస్తున్నట్టు తెలంగాణ పోలీస్‌లకు సమాచారం ఉందని డాగ్స్‌ను ఉపయోగించి జిల్లాలో 3 కేసులు నమోదు చేశామన్నారు. గంజాయి సేవించిన రవాణా చేసిన వ్యక్తుల వివరాలు తెలిస్తే పోలీస్‌లకు సమాచారం ఇవ్వలని ఎస్పి రోహిత్ కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ సమావేశంలో టాస్క్ పోర్స్ సిఐ బెల్ల సత్యనారాయణ,ఎస్ఐ ప్రవీన్‌స్పెషల్ బ్రాంచ్ సిఐ నాగరాజు,అశ్వారాపేట సిఐ కరుణాకర్,సిబ్బంది పాల్గొన్నారు. చాకచక్యంగా వ్యవహరించి గంజాయిని పట్టుకున్న ఆధికారులను,సిబ్బందిని ఎస్పి రోహిత్ రాజ్ అబినందించారు.


**విలేకరులు కావలెను**

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.

**అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత**

ఖమ్మం జిల్లా : కూసుమంచి, తిరుమలాయపాలెం, వైరా టౌన్, ఏన్కూరు, ఖమ్మం టౌన్, అర్బన్, క్రైం, వ్యవసాయం,
భద్రాద్రి కొత్తగూడెం : సుజాతనగర్, మణుగూరు రూరల్,

వార్త

సంప్రదించ వలసిన చిరునామా

జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364